విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

బుధవారం 21 ఆగస్టు 2024 8 పేజీలు

ఇళ్ల నిర్మాణాల నాణ్యతలో

రాజీపడొద్దు

ఆప్షన్-3 ఇళ్ల ఏజెన్సీలతో త్వరితగతిన పూర్తికి పనులపై పర్యవేక్షణ

100 రోజుల కార్యాచరణ ప్రణాళిక పరిధిలోని లక్ష్యాలు పూర్తి చేయాలి : మంత్రి పార్థసారధి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక)/ కంకిపాడు : పేదల ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యతలో రాజీపడొద్దని, నాణ్యతా ప్రమాణాలు పాటించాల్సిందేనని, లేకుంటే చట్టపర చర్యలు తప్పవని రాష్ట్ర గృహ నిర్మాణ, ఐఅండ్ పీఆర్ మంత్రి కొలుసు పార్థసారధి స్పష్టం చేశారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో మంత్రి మంగళవారం గృహ నిర్మాణంపై జిల్లాస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వివిధ లే అవుట్లలో విద్యుత్, నీరు, అంతర్గత రహదారులు తదితర వసతులు ఉన్నందున త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు అధికారులు చొరవ చూపటంతో పాటు లబ్ధిదారులను ప్రోత్సహించాలన్నారు. గృహ నిర్మాణం, డీఆర్డీఏ, మెప్మా, మున్సిపల్, డ్వామా, లీడ్ బ్యాంక్, మండల, నియోజక వర్గాల ప్రత్యేక అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఏదైనా సమస్య ఉంటే తక్షణం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాన్నారు. జీల్లాలో పీఎంఏవై అర్బన్, గ్రామీణ పరిధిలో దాదాపు 9వేల ఇళ్లు నిర్మాణాలు లిమిట్ లెవల్, రూఫ్ క్యాస్ట్ లెవల్‌లో ఉన్నవాటిని 100 రోజుల్లో పూర్తి చేయాలన్నారు. మిగిలిన ఇళ్ల నిర్మాణాల పూర్తికి చొరవ చూపాలని, ఎక్కడైనా పిల్లింగ్‌కు సమస్యలు ఉంటే ప్లైయాష్‌ను కూడా ఉపయోగించుకోవాటంపై దృష్టి సారించాలన్నారు. నిర్దేశ డిజైన్ ప్రకారం ఇళ్ల నిర్మాణాలు జరిగేలా చూడాలని, అధికారులు నిరంతర పర్యవేక్షణ అవసమని స్పష్టం చేశారు. అవసరం మేరకు అర్బన్ లేఅవుట్లు మౌళిక వసతులకు అమృత్ ప్రాజెక్టులను రూపొందించాలని సూచించారు. ఎంపీ కేశినేని నివనాథ్, ఎమ్మెల్యేలు వసంత కృష్ణప్రసాద్, కొలికపూడి శ్రీనివాసరావు తమ నియోజక వర్గాల్లో ఇళ్ల నిర్మాణ అంశాలను సమావేశంలో ప్రస్తావించారు. ఇళ్ల నిర్మాణ చెల్లింపుల్లో 2019 ముందు జరిగిన ఇళ్ల నిర్మాణాలకు ప్రాధాన్యత, భూసేకరణ, గృహ నిర్మాణ శాఖ సిబ్బంది కొరత, సొంత స్థలంలో ఇళ్ల నిర్మాణాలు, గృహ నిర్మాణ సామాగ్రి, ఆప్షన్-3 ఇళ్లపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో ఏపీఎస్‌హెచ్‌సీఎల్ ఎండీ రాజాబాబు, జిల్లా కలెక్టర్ డా.సృజన, జేసీ డా.నిదిమీనా,

మిగతా 2 లో ...

దేశ సంపదను కార్పొరేట్‌కు

దోచిపెడుతున్న బీజేపీ

జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : దేశ సంపదను ఆదానీ, అంబానీలకు బీజేపీ ప్రభుత్వం దోచిపెడుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ అన్నారు. కర్షకులు, కార్మికులను పట్టించుకోకుండా వారిని వలస బాట పట్టిస్తుందన్నారు. స్థానిక ప్రత్తిపాడు సీపీఐ కార్యాలయంలో నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం ప్రత్తిపాడు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి రామిశెట్టి ఆదేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం సాయంత్రం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిసెంబర్‌లో జరిగే సీపీఐ 100 సంవత్సరాల వేడుకలు ఘనంగా జరపాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను ఆయన తీవ్రంగా విమర్శించారు. కార్మికులు, కర్షకులను పట్టించుకోకుండా దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు తరలిస్తున్నారని ఆయన విమర్శించారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను ఈ ప్రభుత్వం చేయకుండా జాగ్రత్త పడాలని కోరారు. అనంతరం ఏఐటీయూసీ జాతీయ సమ్మేళనం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేడా హనుమంతరావు మాట్లాడుతూ వైజాగ్‌లో జరగనున్న ఏఐటీయూసీ జాతీయ సమ్మేళనానికి అధిక సంఖ్యలో కార్యకర్తలు హాజరవాలన్నారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆకిటి అరుణ్ కుమార్

మిగతా 2 లో ...

భూవివాదాలు

పరిష్కరించండి

అధికారులు సమన్వయం చేసుకోవాలి : మంత్రి లోకేష్

విశాలాంధ్ర-తాడేపల్లి : భూవివాదాలపై ప్రజల నుంచి ఎక్కువ విజ్ఞప్తులు వస్తున్నందున ఆయా సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. సంబంధిత శాఖతో సమన్వయం చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఉండవల్లిలోని నివాసంలో 28వ రోజు మంత్రి నారా లోకేష్ 'ప్రజాదర్బార్'కు మంగళగిరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. తమ సమస్యలను విన్నవించారు. ఆయా విజ్ఞప్తులను పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అమరావతి నిర్మాణం కోసం పెదవడ్లపూడికి చెందిన 40 మంది వృద్ధులు కలిసి

మిగతా 2 లో ...

నమ్మకంగా నటిస్తూ నడిరోడ్డుపై దాడులు 3

గుడివాడలో 6 కేజీల గంజాయి పట్టివేత 3

కేంద్ర భద్రతా చట్టాన్ని అమలు చేయాలి 4

వైద్యురాలిపై దాడికి ఫార్మసీ విద్యార్థుల ర్యాలీ 5

ఇండస్ట్రియల్ పాలసీకి

సలహాలివ్వాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 24-29 ఇండస్ట్రీయల్ పాలసీ తయారు చేయుటకు పరిశ్రమల యజమానులు, పరిశ్రమలకు

మిగతా 2 లో ...

శ్రామిక గర్జన జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విశాఖపట్నంలో సెప్టెంబర్ 3వ తేదిన జరిగే శ్రామిక గర్జన సభను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కోట మాల్యాద్రి పిలుపునిచ్చారు. గుంటూరు నగర బైండింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 నుంచి 3వ తేది వరకు విశాఖపట్నంలో జరిగే ఏఐటీయూసీ జాతీయ సమితి సమ్మేళనాల వాల్ పోస్టర్లను విడుదల కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా కోట మాల్యాద్రి మాట్లాడుతూ బడా పారిశ్రామికవేత్తలకు దేశాన్ని అమ్మకానికి పెట్టిన బీజేపీ ప్రభుత్వం కార్మిక వర్గంపై దాడులు నిర్వహిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నో

మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

ఇళ్ల నిర్మాణాల్లో రాజీపడొద్దు

వీఎంసీ కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర, అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్, హౌసింగ్ సీఈ ప్రసాద్, హౌసింగ్, డీఆర్‌డీఏ, డ్వామా పీడీలు రజనీకుమారి, శ్రీనివాసరావు, సునీత, ఆర్డీవోలు భవానీశంకర్, రవీంద్రరావు, మాధవి, కేఆర్‌సీసీ స్పెషల్ డీసీ కిరణ్మయి, వీఎంసీ అదనపు కమిషనర్ సత్యవతి, తహసీల్దార్లు, ఇంజనీర్లు, ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వడమే లక్ష్యం : మంత్రి కొలుసు పార్థసారధి

కంకిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలోని మండల హౌసింగ్ గోదాముసు మంగళవారం ఉదయం రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తనిఖీ చేశారు. గోదాములోని గృహ నిర్మాణ సామగ్రి నిల్వ, పంపిణీ తదితర రికార్డులను పరిశీలించారు. కంకిపాడు గోదాముకు 1,16,881 సిమెంట్ బస్తాలు రాగా 1,16,182 బస్తాలు లబ్ధిదారులకు పంపిణీ చేశామని ఇంక 698 బస్తాలు నిల్వ ఉన్నాయని, అలాగే 8,13,290 కిలోల స్టీల్ రాగా 6,83,692 కిలోల స్టీల్ పంపిణీ చేసామని ఇంక 1,29,598 కిలోల స్టీల్ నిల్వ ఉందని హౌసింగ్ అధికారులు మంత్రి పార్థసారధికి తెలిపారు. రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలకందరికీ వచ్చే 2029 సంవత్సరానికి ఇల్లు కట్టించి ఇవ్వాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఈ సంవత్సరం 1.25 లక్షల గృహాల నిర్మాణం పూర్తి చేయాలని, వచ్చే ఆగస్టు నెలలోగా 7 లక్షల గృహాలను పూర్తి చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. ఇదివరకే మంజూరైన ఇళ్లను పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సంవత్సరం టిడ్కో ఇళ్లను రూటికి నూరు శాతం పూర్తిచేసి లబ్ధిదారులకు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి మొయిదిన్ దివాన్, మేనేజింగ్ డైరెక్టర్ పి. రాజాబాబు జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, పెనమలూరు శాసన సభ్యులు బోడె ప్రసాద్, హౌసింగ్ సిఈ జివి. ప్రసాద్, ఉయ్యూరు ఆర్డీఓ డి. రాజు, మార్కెటింగ్ ఏడి. నిత్యానందం, గృహ నిర్మాణ సంస్థ ఈఈ ఎస్. వెంకటరావు, డిఈ శివప్రసాద రావు, ఏఈ అబ్దుల్ జిలాని తదితర అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

దేశ సంపదను కార్పొరేట్‌లకు దోచిపెడుతున్న బీజేపీ

మాట్లాడుతూ కార్మిక సంఘాల ఐక్యతతో పోరాడితే విజయం సాధించవచ్చని అన్నారు. ఏఐటీయూసీ కార్మికుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సహాయ కార్యదర్శి సోమేపల్లి వీరాంజనేయులు, ఏఐటీయూసీ ప్రతిపాడు నియోజకవర్గ అధ్యక్షులు మేడా తాతారావు, ఏఐటీయూసీ ప్రత్తిపాడు నియోజకవర్గ కార్యదర్శి గోపిరెడ్డి నాగిరెడ్డి, ఏఐవైఎఫ్ నియోజకవర్గ నాయకులు జి.ప్రవీణ్, ఉప్పలపాడు గ్రామ కార్యదర్శి బ్రహ్మయ్య, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

భూవివాదాలు పరిష్కరించండి

సేకరించిన రూ.28 వేల విరాళాన్ని ప్రజాదర్బార్‌లో మంత్రి నారా లోకేష్‌ను కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారికి మంత్రి అభినందనలు తెలిపారు. మంగళగిరి నియోజకవర్గం పెదవడ్లపూడికి చెందిన రైతులు మంత్రి నారా లోకేష్‌ను కలిశారు. వైసీపీ అండతో గ్రామంలోని ఉప్పలపాటి చెరువు కట్టను కొంతమంది ఆక్రమించారని, దీంతో వ్యవసాయ పనులకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోందని ఫిర్యాదు చేశారు. ఆక్రమణలు తొలగించి రహదారి సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న బోధనేతర సిబ్బందికి మినిమమ్ టైం స్కేల్ వర్తింపజేయాలని కాంట్రాక్ట్ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఆయా విన్నపాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

శ్రామిక గర్జన జయప్రదం చేయండి

పోరాటాల ద్వారా సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ అమలు చేయాలని చూస్తున్న బీజేపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పటానికి కార్మిక వర్గం ఉద్యమాలకు దిశానిర్దేశం చేయటానికి జాతీయ సమితి సమ్మేళనాలు నిర్వహించబడటం జరుగుతుందని తెలిపారు. ఈ సమితి సమావేశాల్లో భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందించి ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడానికి కార్మిక వర్గాన్ని పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహించటానికి పిలుపునివ్వడం జరుగుతుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రభుత్వ సంస్థ విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేయాలని చూస్తున్న ఈ ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాలని, కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని తదితర డిమాండ్లకు శ్రామిక జన ప్రదర్శన విశాఖపట్నం నగరంలో 3వ తేదిన జరుగుతుందని, ఈ ప్రదర్శన సభలో కార్మిక వర్గం పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్షులు రావుల అంజిబాబు, ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి మంగా శ్రీనివాసరావు, ప్రజానాట్యమండలి అధ్యక్షులు మహేంద్ర, బైండింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు తోక శ్రీనివాసరావు, వై.వెంకటేశ్వర్లు, వై.శ్రీనివాసరావు, శంకర్, ఉదయ్ కుమార్, నారాయణ, లక్ష్మీనారాయణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

50 ఏళ్లుగా 'పిచ్చయ్య' ప్రస్థానం

ప్రజాకళాకారుడు పిచ్చయ్యకు ప్రజానాట్య మండలి సన్మానం

విశాలాంధ్ర-విజయవాడ: ప్రజా గాయకుడిగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి పురస్కారం పొందిన ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర కోశాధికారి రెడపంగు పిచ్చయ్యకి ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ నగర శాఖ ఆధ్వర్యంలో మంగళవారం దాసరి భవన్‌లో సత్కార సభ జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా కేవీ భాస్కరరావు అధ్యక్షత వహించగా ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి చంద్రనాయక్ సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు ఎన్టీఆర్ జిల్లా ప్రజానాట్యమండలి ఇన్‌ఛార్జ్ లంక దుర్గారావు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పిచ్చయ్య గత 50 సంవత్సరాలుగా ప్రజా కళాకారుడిగా అతను సాగించిన ప్రస్థానాన్ని కొనియాడారు. వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రజానాట్య మండలి కార్యక్రమాలు, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వివిధ కళా వేదికల పై తన పాటల ద్వారా ప్రజలను చైతన్య పరిచారు. ఆయన కళా ప్రస్థానాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రజా గాయకుడు అనే బిరుదుతో వారిని సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి జేవీ శర్మ, దోనేపూడి సూరిబాబు, ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి లంక గోవిందరాజులు, తూనం వీరయ్య, శాఖమూరి రంగారావు' ఎస్.కె.భాషా, అయిత అంజనేయులు, తెద్దు వెంకటేశ్వరరావు ,ఎస్.కె.ఆలీ' లంక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఇండస్ట్రియల్ పాలసీకి సలహాలివ్వాలి

సంబంధించిన వివిధ అసోషియేషన్ల నుంచి సలహాలు, సూచనలు తెలుసుకొని ప్రభుత్వానికి నివేదించుటకు స్పెషల్ డీఐఈపీసీ సమావేశాన్ని ఏర్పాటు చేశారని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ తెలిపారు. కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో స్పెషల్ డీఐఈపీసీ సమావేశం కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా నవ్యాంధ్ర ప్లాస్టిక్ అసోసియేషన్ సెక్రెటరీ ఎం.కోటేశ్వరరావు మాట్లాడుతూ పవర్ చార్జెస్, ట్రూ చార్జెస్ తగ్గించాలని, వేస్ట్ ప్లాస్టిక్‌కి 18 శాతం ఉన్న జీఎస్టీని 5 శాతానికి తగ్గించాలని కోరారు. గతంలో యూనిట్ కాస్ట్ రూ. 75 లక్షలు ఉంటే ప్రస్తుతం రూ.25 లక్షలకు తగ్గించారని, దాన్ని పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఎంవీ శివ కుమార్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఆర్.వెంకట రావు, డిప్యూటీ డైరెక్టర్ ఎం.సుధాకర్, డిప్యూటీ డైరెక్టర్ ఏపీ ఖాదీ అండ్ వీఐ బోర్డు రమేష్ బాబు, అసిస్టెంట్ డైరెక్టర్ చేనేత, జౌళి శాఖ వనజ, వివిధ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

కండ్లకలకపై ముందస్తు జాగ్రత్తలు అవసరం

విశాలాంధ్ర-విజయవాడ : కండ్లకలక పట్ల అవగాహన పెంచుకొని ముందస్తు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని ఎల్వీపీఈఐ నేత్ర వైద్యులు డాక్టర్ అనాహిత కాటే సూచించారు. ఈ మేరకు మంగళవారం విజయవాడలోని ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ కోడే వెంకటాద్రి చౌదరి క్యాంపస్ లో జరిగిన వైద్య సదస్సులో ఆమె ప్రసంగించారు. కండ్లకలక సంభవించుటకు వైరస్‌లు, బ్యాక్టీరియా అలర్జీలు అనేవి ప్రధాన కారణం అన్నారు. కండ్లకలకను సాధారణంగా "పింక్ ఐ " (గులాబీ కన్ను) అని పిలుస్తారన్నారు. కండ్లకలక వ్యాప్తిని నివారించుటకు పరిశుభ్రత చాల అవసరం అని, పై లక్షణాలు కనిపిస్తే నేత్ర వైద్య నిపుణుని సంప్రదించాలని సూచించారు.

నాటుసారా స్థావరాలపై దాడులు

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : మచిలీపట్నం పోలాటితిప్ప గ్రామంలో నాటుసారా స్థావరాలపై మంగళవారం గ్రామ కమిటీ సభ్యులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సుమారుగా 700 లీటర్ల బెల్లం ఊటను గుర్తించి ధ్వంసం చేశామని గ్రామ సర్పంచ్ మోకా రాజు వెల్లడించారు. నాటుసారా తయారు చేసిన వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకుంటామని సర్పంచ్, గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు.

పని సర్దుబాటు బహిష్కరించిన టీచర్లు

విశాలాంధ్ర-విజయవాడ: పని సర్దుబాటు పేరులో పాఠశాలల్లో అదనంగా ఉన్న ఉపాధ్యాయులను వేరే పాఠశాలలకు బదిలీ చేసే ప్రక్రియను అన్ని ఉపాధ్యాయ సంఘాలు బహిష్కరించాయి. పటమట బాలికల పాఠశాలలో మంగళవారం విద్యాశాఖా అధికారులు చేపట్టిన కౌన్సెలింగ్‌ని ఉపాధ్యాయులు వ్యతిరేకించారు. బయట నుంచి వచ్చిన జిల్లా పరిషత్, ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులతో నగర పాలక సంస్థ బడుల్లో ఎలా భర్తీ చేయటం ఏమిటి? అని నిలదీశారు. 24 ఏళ్లుగా మున్సిపల్ టీచర్లు ఎస్జీటీలు పని చేస్తున్నారని తెలిపారు. మున్సిపాలిటీలో ఆరు సంవత్సరాలుగా పదోన్నతులు జరగలేదన్నారు. అక్రమ పద్ధతిలో చేపట్టిన కౌన్సెలింగ్‌పై నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా విద్యాశాఖాధికారికి వినతి పత్రం అందించిన తమ సమస్యలను సహృదయంతో పరిశీలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు ఎస్.మస్తాన్‌రావు, పీఆర్టీయూ నాయకులు గంటా సత్యం, ఎన్‌టీఎఫ్ నాయకులు జే.శ్రీనివాసరావు, యూటీఎఫ్ నాయకులు కె.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

'ఇన్ఫినిటీ వ్యూ గ్లాస్ రూఫ్ 'చూపించిన ఎంజి విండ్సర్

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: జేఎస్ డబ్ల్యు ఎంజి మోటార్ ఇండియా మొదటి ఇంటిలిజెంట్ క్రాస్ ఓవర్ యుటిలిటీ వెహికిల్ సిఐఎస్ ఇన్ఫినిటి గ్లాస్ రూఫ్' ను చూపించిందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. కారులోని విలాసవంతమైన క్యాబిన్ తో బయటి వాతావరణాన్ని నిరంతరంగా మిశ్రమం చేసి గొప్ప విలక్షణమైన డిజైన్ ఈ ఆవిష్కరణకు ఉందన్నారు. సిఎల్ఎస్ శ్రేణిలో మొదటి ఏరో-లౌంజ్ సీట్లు ఇటీవల వెల్లడించిన తరువాత ఈ టీజర్ విడుదలైందన్నారు. ఈ ఫీచర్స్ ఆచరణీయత, పనితీరుపై రాజీ లేని ప్రీమియం డ్రైవింగ్ అనుభవాన్ని కోరుకునే భారతదేశపు వినియోగదారుల కోసం ఎంజి విండ్సర్ ప్రముఖ ఎంపికలలో ఒకటిగా చేసిందన్నారు. సిఐఎస్లు పరిపూర్ణమైన ఏరోడైనమిక్ డిజైన్ విశాలమైన ఇంటీరియర్స్ యొక్క ఇచ్చినమైన మిశ్రమాన్ని అందిస్తాయన్నారు. విలక్షణత అనుమారీలత కారణంగా, రోజూ ప్రయాణించడానికి లేదా వారాంతాల్లో విహారాలకు కుటుంబాలు కావలసినంత సౌకర్యంలో ప్రయాణించడాన్ని యువిలు నిర్ధారిస్తాయని వివరించారు.

గుక్కెడు మంచినీరు ఇచ్చి మా ప్రాణాలు కాపాడండి

విశాలాంధ్ర-ఏ కొండూరు: ఫ్లోరైడ్ సిలికాన్‌తో కలుషితమైన నీరు తాగి చనిపోతున్నామని గుక్కుడు శుద్ధి చేసిన కృష్ణా జలాలు అందించి మా ప్రాణాలు కాపాడాలని కిడ్నీ బాధిత రోగులు సీపీఐ ప్రతినిధి బృందంతో మొర పెట్టుకున్నారు. సీపీఐ కిడ్నీ బాధితుల తరపున అనేక రకాలైన ఉద్యమాలు చేసిందని బాధితులు తెలిపారు. కిడ్నీ వ్యాధి బారిన పడిన ఏ కొండూరు మండలం బీసీ కాలనీకి చెందిన కిడ్నీ బాధితులతో సీపీఐ మండల కార్యదర్శి మేకల దేవిడ్‌తో తను వ్యాధితో బాధపడుతున్న వివరాలు తెలుపుతూ కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా దేవిడ్ విలేకరులతో మాట్లాడుతూ తిరువూరు నియోజక వర్గానికి శుద్ధి చేసిన కృష్ణా జలాలు అందించాలని



పాడెక్కుతున్న ప్రజారోగ్యాన్ని కాపాడి గుక్కెడు మంచినీరు ఇచ్చి వారి ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత పాలక ప్రభుత్వాలపై ఉందని కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న ప్రతి రోగికి నెలకు రూ.10 వేలు పెన్షన్ ఇవ్వాలని, అంగన్వాడి సెంటర్ల ద్వారా న్యూట్రిషన్ ఫుడ్ అందించాలని, వ్యాధితో చనిపోయిన ప్రతి కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆ కుటుంబాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఐ ఎన్టీఆర్ జిల్లా ఆధ్వర్యంలో ఏ కొండూరు దయాల సిస్ సెంటర్ నుండి విజయవాడ కలెక్టరేట్ వరకు ఈనెల 27 28 29 తేదీలలో ప్రజా ఆరోగ్య పరిరక్షణ పాద యాత్ర చేస్తున్నట్లు దేవిడ్ తెలిపారు. 27వ తేదీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కే రామకృష్ణ ఈ పాదయాత్రను ప్రారంభిస్తారని, ఈ పాదయాత్ర జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర ఆధ్వర్యంలో జరుగుతుందని దేవిడ్ తెలిపారు. సీపీఐ ప్రతినిధి బృందంలో ముచ్చింతల వెంకటేశ్వరరావు భూక్య రవి.డి మహేష్ ఎం శ్రీను. బాణావతి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నమ్మకంగా నటిస్తూ నడిరోడ్డుపై దాడులు!

- ఆటోడ్రైవర్ల ముసుగులో అల్లరిమూకలు హల్‌చల్
- నమ్మకంగా ఆటోలో ఎక్కించుకుని అదును చూసి ప్రయాణికులపై దాడులు
- డబ్బులు, సెల్‌ఫోన్లు లాక్కుని నడిరోడ్డుపై వదిలేస్తున్న దుర్మార్గులు
- బస్టాండ్, రైల్వే స్టేషన్ కేంద్రాలుగా చేసుకున్న అల్లరిమూకలు
- వరుస ఘటనలతో నగర వాసుల బెంబేలు

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: ఆటో డ్రైవర్ల ముసుగులో కొందరు అల్లరిమూకలు చెలరేగిపోతున్నారు. నమ్మకంగా ప్రయాణికులను ఆటోల్లో ఎక్కించుకుని నిర్మానుష్య ప్రదేశానికి తీసుకువెళ్లి దాడులకు పాల్పడుతున్నారు. వారి వద్ద ఉన్న డబ్బులు, సెల్‌ఫోన్లు, విలువైన వస్తువులను లాక్కుని నడిరోడ్డుపై వదిలివెళుతున్నారు. వరుసగా నగరంలో జరుగుతున్న ఈ తరహా దాడులు ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నారు. ముఖ్యంగా పండిట్ నెహ్రూ బస్టాండ్, రైల్వే స్టేషన్ పరిసరాల్లో ఇటువంటి నేరస్తులు తిష్టవేసి ప్రయాణికులను గుల్ల చేస్తున్నారు.

వరుస ఘటనలు...

నగరంలో ఈ తరహా దాడులు, చోరీలు వరుసగా జరుగుతున్నాయి. ఈ నెల 16వ తేదీ రాత్రి యనమలకుదురుకు చెందిన ఓ వ్యక్తి కరీంనగర్ వెళ్లేందుకు పండిట్ నెహ్రూ బస్టాండ్‌కు వచ్చాడు. అతనికి ఆరోగ్యం సరిగా లేకపోవడంతో మళ్లీ యనమలకుదురు వెళ్లేందుకు రాత్రి 10 గంటల సమయంలో ఆటోలో బయలుదేరాడు. కొద్దిదూరం వెళ్లిన తర్వాత నిర్మానుష్య ప్రదేశంలో ఆటో డ్రైవర్ అతడిపై దాడి చేసి రూ.1,000 నగదు, సెల్‌ఫోన్ లాక్కుని పారిపోయాడు. అదేవిధంగా ఆదివారం రాత్రి ప్రకాశం జిల్లాకు చెందిన ఓ బి.టెక్ విద్యార్థి ఇబ్రహీంపట్నం వెళ్లేందుకు పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు సర్వీస్ ఆటోలో చేరాడు. అక్కడి నుంచి మరో సర్వీస్ ఆటోలో ఇబ్రహీంపట్నం బయలుదేరగా, సూరాయపాలెం వద్దకు వెళ్లగానే, ఆటోలో ఉన్న మరో ఇద్దరు ప్రయాణికులు, ఆటో డ్రైవర్ కలిసి ఆ విద్యార్థిపై దాడి చేసి సుమారు 2వేలు నగదు లాక్కున్నట్లు తెలిసింది. అతని సెల్‌ఫోన్ లాక్కునేందుకు ప్రయత్నించగా, అతను పారిపోయి విజయవాడ చేరుకుని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. కొద్దికాలం కిందట ఇదే తరహాలో రైల్వే స్టేషన్ వద్ద ఓ ప్రయాణికుడిని ఆటోలో ఎక్కించుకుని భవానీపురం ప్రాంతానికి తీసుకువెళ్లి దాడి చేసి డబ్బులు, ఫోన్ లాక్కున్నారు. ఇలా తరచూ ఈ తరహా నేరాలు జరుగుతుండటంతో రాత్రివేళ ప్రయాణికులు భయాందోళనలకు గురవుతున్నారు.

డబ్బులు లాక్కునే క్రమంలోనే హత్య!

రోడ్డు పక్కన, ఖాళీ ప్రదేశాల్లో నిద్రపోతున్న వారిపై దాడులు చేయడం, డబ్బులు లాక్కుని పారిపోవడం వంటి ఘటనలు కూడా నగరంలో జరుగుతున్నాయి. రెండు రోజుల కిందట కాళేశ్వరరావు మార్కెట్ వద్ద నిద్రిస్తున్న హోటల్ కార్మికుల నుంచి పాత నేరస్థుడు ఓ వ్యక్తి డబ్బులు లాక్కునేందుకు ప్రయత్నించడంతో వారు తమ వద్ద ఉన్న చాకులతో దాడి చేసినట్లు తెలిసింది. దీంతో తీవ్రంగా గాయపడిన పాత నేరస్థుడు కొద్ది దూరం వెళ్లి కిందపడి చనిపోయాడు. ఇలా తరచూ ఏదో ఒకచోట డబ్బుల కోసం దాడులకు పాల్పడటం నిత్యకృత్యంగా మారింది. వెంటనే పోలీసులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

6 కేజీల గంజాయి పట్టివేత

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ రూరల్ ఎస్సై చంటిబాబు తన సిబ్బందితో కలిసి శ్రీకాళహస్తి కాలనీ సమీపంలో గంజాయి పట్టుకున్నట్లు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ చంటిబాబు మాట్లాడుతూ శ్రీకాళహస్తి కాలనీ సమీపంలో ద్రోణాదుల వారి వీధికి చెందిన (మైనర్)ను తాసిల్దార్ సమక్షంలో అదుపులోకి తీసుకొనడం జరిగిందన్నారు. అతని వెంట వచ్చిన ఇద్దరు వ్యక్తులు తప్పించుకొని పరారైనాట్లు తెలిపారు. మైనర్ వద్ద పాడేరు నుంచి తీసుకొచ్చిన 6 కేజీల 300గ్రా గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మైనర్‌ను జువనైల్ హోంకు తరలిస్తునట్లు, పరారీలో ఉన్న ఇద్దరు ముద్దాయిల కోసం రెండు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టినట్లు తన ప్రకటనలో తెలిపారు.

శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సిఐ కె ఈశ్వరరావుకు సూచించారు. చల్లపల్లి సీఐగా సోమవారం బాధ్యతలు చేపట్టిన కె ఈశ్వరరావు మంగళవారం ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

రైస్ పుల్లింగ్ ముఠా గుట్టురట్టు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): రైస్ పుల్లింగ్ ముఠా గుట్టును విజయవాడ టూటౌన్ పోలీసులు రట్టు చేశారు. ఈ కేసులో మంగళవారం ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. నగరానికి చెందిన రాజు(39), రామ కృష్ణ(40), అనిల్‌కుమార్(37), మున్న(26), మహేష్(38), సుమన్ (46)లు రైస్ పుల్లింగ్ ముఠాగా ఏర్పడ్డారు. అందులో రాజు తెలంగాణా రాష్ట్రాంలో రైస్ పుల్లింగ్ చేయడం నేర్చుకుని నగరానికి వచ్చి ఇక్కడ కూడా రైస్ పుల్లింగ్ చేయాలని ప్రణాళిక రచించారు. ఈనేపథ్యంలో వైఎస్సార్ కాలనీ మసీదు రోడ్డులో రైస్ పుల్లింగ్ కావాల్సిన పరికరాలు దాచిపెట్టారు. రాత్రీ గస్తీ తిరిగుతున్న సీఐ కొండల రావును చూసి పారి పోతున్న రైస్ పుల్లింగ్ ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రైస్ పుల్లింగ్ చేసే సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సోనీ నుంచి బ్రావియా9 4కె టెలివిజన్ సిరీస్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): తమ అత్యాధునిక ఎక్స్‌ఆర్ బ్యాక్‌లైట్ మాస్టర్ డ్రైవ్‌తో లోడ్ చేయబడిన తాజా ఫ్లాగ్‌షిప్ మినీ ఎల్ఈడి టెలివిజన్ సిరీస్ బ్రావియా9ను ఆవిష్కరించినట్లు సోనీ ఇండియా వెల్లడించింది. అధునాతన ఏఐ ప్రాసెసర్ ఎక్స్‌ఆర్ శక్తివంతమైన, ఈ అత్యాధునిక టెలివిజన్ సిరీస్ అసమానమైన లీనమయ్యే అనుభవాన్ని అందించడానికి రూపొందించబడింది. కొత్త బ్రావియా9 సిరీస్ 189 సెం.మీ. (75), 215 సెం.మీ. (85) స్క్రీన్ పరిమాణంలో అందుబాటులో ఉంటుంది. బ్రావియా9 సిరీస్‌లోని అధునాతన ఏఐ ప్రాసెసర్ ఎక్స్‌ఆర్ దృష్టి, ధ్వని యొక్క మానవ అవగాహనను అర్థం చేసుకోవడం ద్వారా వీక్షణను విప్లవాత్మకంగా మారుస్తుంది.

తుమ్మలపల్లిలో పీఎం విశ్వకర్మ యువజన స్కీం అవగాహన సదస్సు

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఆర్థిక సేవలు విభాగం వారి ఆదేశానుసారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి ఆధ్వర్యంలో మంగళవారం తుమ్మలపల్లి కళాక్షేత్రం నందు ప్రధానమంత్రి విశ్వకర్మ యువజన స్కీం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమితి కన్వీనర్ సివిఎన్ భాస్కరరావు ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని బ్యాంకులు సహకారంతో నిర్వహించారు. పీఎం విశ్వకర్మ స్కీం అర్హతలు దరఖాస్తు విధానాలను ప్రయోజనాలను తెలిపారు. ప్రతి కుటుంబంలో 18 సంవత్సరాలు నిండిన ఒకరికి ఈ ఒక్క స్కీం వర్తిస్తుందని గత ఐదు సంవత్సరాల నుంచి కేంద్ర ప్రభుత్వ స్వయం ఉపాధి లేదా వ్యాపార అభివృద్ధికి సంబంధించిన రుణాలను పొందిన వారు ప్రభుత్వ ఉద్యోగుల వారి కుటుంబ సభ్యులు అర్హులు కారని తెలిపారు. సాంప్రదాయ వృత్తుల వారికి ఈ యొక్క స్కీం ద్వారా వృత్తిపరమైన శిక్షణను ఉచితంగా ఐదు నుంచి 7 వరకు ప్రాథమిక శిక్షణతో పాటు 15 రోజులు ఉన్నత స్థాయి శిక్షణ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. శిక్షణ కాలంలో రోజుకి 500 రూపాయలు చొప్పున స్టీఫెన్ ఇవ్వబడునన్నారు. ఆ తర్వాత శిక్షణ పొందిన గుర్తింపు పత్రం ఆధారంగా ఆయా వృత్తిపైన బ్యాంకులు అతి తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాల కేంద్ర, రాష్ట్ర శాఖల అధికారులు రాష్ట్రంలో అన్ని బ్యాంకులు, అధికారులు, వీఎం విశ్వకర్మ స్కీము, లబ్ధిదారులు, బ్యాంకుల ఖాతాదారులు పాల్గొన్నారు.

హెచ్‌ఐవిపై అవగాహన

విశాలాంధ్ర-నందిగామ: మాగల్లు గ్రామ సచివాలయంలో నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ మరియు ఆంధ్రప్రదేశ్ స్టేట్‌ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వారి సంయుక్త సహకారంతో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మరియు నివారణ సంస్థల వారి ఆధ్వర్యంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ వారి సమక్షంలో గ్రామ సచివాలయంలో హెచ్‌ఐవి ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి నివారణలో భాగంగా మీకు తెలుసా అనే ప్రోగ్రాం ద్వారా హెచ్‌ఐవి ఏ విధంగా వస్తుంది హెచ్‌ఐవి ఏ విధంగా రాదు వస్తే మందులు ఎక్కడ దొరుకుతాయి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీసి నుండి డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ చక్రవర్తి పాల్గొనడం జరిగింది చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ప్రోగ్రాం మేనేజర్ శ్రీరామ్ శ్రీనివాస్, డిస్టిక్ రిసోర్స్ పర్సన్ డాక్టర్ లక్ష్మీ నాయక్, జోనల్ సూపర్వైజర్ సుందర్ రావు, లింకు వర్కర్ వెంకట్ రావమ్మ, ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.

పంట చేనులో దొంగతనం

విశాలాంధ్ర-వీరులపాడు: వీరులపాడు మండలం జగన్నాథపురంలో పాకాలపాటి నాగేశ్వరావుకి చెందిన మొక్కజొన్న పొలంలో మంగళవారం మధ్యాహ్నం నంది గామ డివిఆర్ కాలనీకి చెందిన ముగ్గురు ఆటోలో వచ్చి దొంగతంగా కంకులు ఇరుస్తుండగా పాకాలపాటి మురళి పట్టుకుకొని పోలీసులకు సమాచారం అందించాడు. పట్టుబడిన వారు తనను బెదిరించినట్టు పోలీసులకు తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఆటోతో సహా వారిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసు శాఖ గస్తీ ని ముమ్మరం చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

సీఐకు ఐవీఎం సురేష్ సత్కారం

విశాలాంధ్ర-చల్లపల్లి : ఉత్తమ అధికారిగా పేరు తెచ్చుకోవాలని ఐవీఎం ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్ ఆకాంక్షించారు. మంగళవారం చల్లపల్లి పోలీస్ శాఖ సర్కిల్ కార్యాలయంలో సీఐ కే.ఈశ్వరరావును ఐవీఎం సురేష్, చల్లపల్లి ఉప సర్పంచ్ ముమ్మనేని రాజకుమార్ (నాని) మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. ప్రజలకు ఉత్తమ సేవలు అందించి పోలీస్ శాఖకు వన్నె తేవాలని కోరారు.

తృటిలో తప్పిన బస్సు ప్రమాదం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో ఒక ప్రైవేటు బస్సుకు మంగళవారం తృటిలో ప్రమాదం తప్పగా, అదే సమయంలో ఈ బస్సులో రేషన్‌బియ్యం అక్రమ సరఫరా జరుగుతున్నట్లు అధికారులకు ఫిర్యాదులు అందాయి. వివరాల్లోకి వెళితే...విస్సన్నపేటకు చెందిన ఒక ప్రైవేటు విద్యాసంస్థకు చెందిన బస్సు విస్సన్నపేట, చాట్రాయి మండలాలకు చెందిన కొందరు విద్యార్థులతో విస్సన్నపేట వైపు వస్తోంది. ఈ క్రమంలో స్థానిక పాత పోలీస్‌స్టేషన్ సమీపంలో బస్సు యాక్సిల్ రాడ్ విరిగి, బస్సు అదుపు తప్పి, సమీపంలోని దుకాణాల వైపు దూసుకెళ్లింది. డ్రైవర్ చాకచక్యంతో రోడ్డు మార్జిన్లో బస్సు నిలిచిపోగా, మరమ్మతులు చేపట్టారు. ఈ ఘటనతో అక్కడికి చేరుకున్న స్థానికులకు బస్సులో కొన్ని బియ్యం మూటలు కనిపించటం, బస్సు సిబ్బందిని ఈ విషయమై ప్రశ్నించగా అనుమానాస్పదంగా సమాధానాలు ఇవ్వటంతో రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారంటూ అధికారులకు ఫిర్యాదులు అందాయి. ఈలోగా బస్సులోని బియ్యాన్ని బస్సు సిబ్బంది మరో వాహనంపై తరలించారు. ఈ ఘటనపై అధికారులు విచారణ చేపట్టారు.

PUBLIC NOTICE

My Client M/s. Aruna Motors Pvt.Ltd., Regd.Office: Door No. 48-10-12, Ramachandra Nagar, Opp. to Dr. NTR Health University, Vijayawada-520008 erstwihile Branch at Guntur hereby state that the following Customers

Sl. No.	Name of the Customer/ Owner	Vehicle Number	Model Renault	Date of Placing the Vehicle in Service Centre
1.	Kurra Naresh	AP-39/CT-9452	Kwid	21-01-2021
2.	G.Anil Kumar	G.Anil Kumar	Koleos	24-01-2023
3.	Radhakrishna	Radhakrishna	Fluence	03-12-2020

have placed their Vehicles detailed above on the respective dates mentioned therein. In spite of repeated reminders to the Customers' mobiles, there is no response from the Customers. That, our client Unit was closed at Guntur and the Vehicles kept idle for long time, in view of the closure of the business at Guntur, there is no possibilty of retaining the vehicles any more. That, the Customers also liable for parking charges. Hence, my clients call upon the above said 3 Customers to come and collect their Vehicles within 15 days from the date of this publication, failing which the Vehicles will be sent to Scrap and the accured amounts will be adjusted towards parking and other charges and the balance amount if any will be claimed by my client. This is final intimation through Newspaper as the Customers have not provided their addresses and other details at the tiem of handingover Vehicles. Hence, the General Notice.

Kothapalli Ajay Kumar
Advocate For
M/s. Aruna Motors Pvt. Ltd.,

Date : 19-8-2024

కేంద్ర భద్రతా చట్టాన్ని అమలు చేయాలి

విశాలాంధ్ర-చల్లపల్లి : కేంద్ర భద్రతా చట్టాన్ని అమలు చేయాలనీ సిపిఐ జిల్లా నాయకులు గుత్తికొండ రాము పేర్కొన్నారు. కోల్ కత్తా లో జూనియర్ డాక్టర్ పై జరిగిన పాశవిక అత్యాచారం ఘటనకు నిరసనగా సిపిఐ, ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం చల్లపల్లి లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ కోల్ కత లో జూనియర్ డాక్టర్ పై కొంతమంది దారుణంగా హత్యాచారం చేసి హతమార్చిన సంఘటన జరిగితే ఇప్పటివరకు నిందితులపై చర్యలు తీసుకోక పోవడం దారుణమన్నారు. దేశం లో మహిళలకు రక్షణ కరువైందని ఆవేదన వెలిబుచ్చారు. కేంద్ర భద్రతా చట్టాన్ని తీసుకువచ్చి మహిళలకు రక్షణ కల్పిస్తానని చెబుతున్న నరేంద్ర మోడీ ఈ ఘటనపై ఇప్పటి వరకు ఏవిధమైన చర్యలు తీసుకోక పోవడం సిగ్గు చేతన్నారు. ఏపీ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మల్లు పెద్ది రత్న కుమారి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు గడుస్తున్నా మహిళలకు స్వేచ్ఛ, స్వాతం త్ర్యాలు అందని ద్రాక్షగానే ఉన్నాయని పేర్కొన్నారు. అర్ధరాత్రి ఆడది ఒంటరిగా తిరిగినప్పుడే దేశానికి స్వాతంత్ర్యం వచ్చినట్లు అని మహాత్మాగాంధీ చెప్పిన విషయం నేటికీ సాకారం కాలేదన్నారు. మహిళలకు రక్షణకల్పించే విషయంలో వ్యవస్థలో ఉన్న లోపాలను పాలకులు సరిదిద్దటం లేదని విమర్శించారు. ఉన్నావ్, బిల్కీస్ భాను వంటి అనేక సంఘటనలు జరిగినా ప్రభుత్వం తీసుకున్న చర్యలు శూన్యమని విమర్శించారు. విద్యార్థినిలు, మహిళలకు ఇంటా, బయట, పని ప్రదేశాల్లో రక్షణ కరువైయిందని ఆందోళన వ్యక్తం చేశారు. వైద్యం జరిగే ప్రదేశంలో మహి ళలకు రక్షణ కల్పిస్తూ 2022లో తీసుకువచ్చిన బిల్లు అమలులోకి రాలేదన్నారు. కేంద్ర రక్షణ చట్టాన్ని వైద్య విద్యార్థుల కోసం అమలు చేస్తామని ఎందుకు హామీ ఇవ్వలేకపోతున్నారని ప్రశ్నించారు. కోల్‌కత్తాలో జరిగిన హత్యాచారం వంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణం కేంద్ర రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మీర్ రిజ్వాన్ మాట్లాడుతూ ఈ హత్యాచార కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా వేగంగా విచారణ చేసి కామాంధులను కఠినంగా శిక్షించాలని, వైద్య విద్యార్థులకు కేంద్ర రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. సంఘటన జరిగి పది రోజులు దాటినా నిజమైన నిందితులను గుర్తించక పోవడం పలు అనుమానాలకు దారి తీస్తుందన్నారు. నిజమైన నిందితులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా ఉండాలంటే కఠినమైన చట్టాలను తీసుకురావాలన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం : యార్లగడ్డ

విశాలాంధ్ర-గన్నవరం: నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని.. తనను ఎమ్మెల్యేగా ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిన గన్నవరం ప్రజానీకానికి ధన్యవాదాలు తెలిపారు. గన్నవరం పట్టణ శివారులో చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారికి సమీపంలో ఏర్పాటు చేసిన నూతన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే వెంకట్రావు ప్రారంభించారు. ఈసందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతిహామీని నెరవేరుస్తానన్నారు. కార్యక్రమంలో. జాస్తి వెంకటేశ్వరవు వైఎస్ యంపీపీ కొమ్మరాజు సుధీర్, జాస్తి ఫణి పాలడుగు నాని బాబు,గుడపాటి తులసి మోహన్, గూడవల్లి నర్సయ్య,యంపిటిసి సభ్యులులు పడమటి రంగారావు మద్దినేని వెంకటేశ్వరవు, బూసే నాగ ప్రసాద్ మొదుగుముడి సత్యనారాయణ, నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

1 టౌన్ సీఐ శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - గుడివాడ : గుడివాడ 1టౌన్ స్టేషన్ హౌస్ ఆఫిసర్‌గా కొండపల్లి శ్రీనివాస్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో వీఆర్‌లో ఉన్న శ్రీనివాస్ బదిలీపై గుడివాడ 1టౌన్ సిఐగా బాధ్యతలు తీసుకున్నారు.

జర్నలిస్టుపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-గుడివాడ : పామర్రు ఎన్‌టివి విలేకరి వెంకట్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని గుడివాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గూడపాటి రాజు అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఏపీయూడబ్ల్యూజే అనుబంధ గుడివాడ ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గూడపాటి రాజు, మహమ్మద్ జెబీవుల్లా, జిల్లా నాయకులు పాత శ్యామ్, తదితరులు గాయపడిన వెంకట్‌ను పరామర్శించారు వారు మాట్లాడుతూ పామర్రు ఎన్‌టివి విలేకరిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. పాత్రికేయులు పార్టీలకు అతీతంగా, ప్రజల సమస్యలపై పోరాడుతూ ఉంటారన్నారు. అటువంటి వ్యక్తులపై దాడి చేయడం అమానుషమన్నారు. దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వెంకట్‌ను పరామర్శించిన విలేకర్లు గూడపాటి గోపాలకృష్ణ, దండబత్తిన జోసఫ్(తంబి), ఓలేటి రాజేష్, ఎల్.శ్యామ్, నత్తా చంద్రశేఖర్, ఎం.ఎం ముఖర్జీ, వీర్ల శ్రీనివాస్, గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కాగిత మామిడి కోళ్ల కాల్వ పరిశీలన

విశాలాంధ్ర-గూడూరు: మండలంలోని కంకటావ, పాబ్బుల్లా పాలెం, లేళ్ళ గరువు గ్రామాల రైతులతో కలిసి ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మామిడి కోళ్ల కాల్వను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు కాల్వకు సరైన సమయంలో నీళ్లు రాకపోతే పంటలు ఎండిపోతున్నాయని ఎమ్మెల్యేకి తెలిపారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఇరిగేషన్ శాఖ ఎస్సీ , డిఇ లతో ఫోన్లో మాట్లాడి సమస్యలు వెంటనే పరిష్కరించి రైతులను ఆదుకోవాలని తెలిపారు. ఈ పర్యటనలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతన స్వామి, జనసేన నియోజకవర్గం సమన్వయకర్త పంచకర్ల సురేష్, కంకటావ సర్పంచ్ మోహన్ రావు, వాకా శ్రీనివాసరావు, సిరం సంతోష్ తదితరులు ఉన్నారు.

భారత్‌బంద్‌కు సహకరించండి

-ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి పిలుపు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: నేడు జరిగే భారత్ బంద్ కు సహకరించాలని గుడ్లవల్లేరు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి పిలుపునిచ్చింది. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి గుడివాడ నాయకులు పొంగులేటి జయరాజు ఆధ్వర్యంలో మంగళ వారం గుడ్లవల్లేరు ప్రధాన సెంటరులో అంబేద్కర్ విగ్రహంకు పూలమాలవేసి నిర్వహించిన సమావేశంలో కుట్రపూరితంగా ఎస్సీ, ఎస్టీల్లో విబేధాలు సృష్టించడానికి కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పుతో ఎస్సీ వర్గీకరణను తీసుకొచ్చారని సమితి నాయకులు ఆరోపించారు. బంద్‌లో పాల్గొనాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడివాడ నియోజకవర్గ మాలమహానాడు అధ్యక్షుడు చేబత్తిన నందేశ్వర రావు, మేకల అనిల్, కంచర్ల ప్రకాష్, గుదే రవి, దావులూరి అజయ్, రేమల్లి ప్రసాద్, దారం నిరంజనరావు, గోట్రు నాగబాబు, గోట్రు కోటేశ్వరరావు పేర్కొన్నారు.

గుడివాడలో కూటమి ఐక్యతను కాపాడుతాం : టిడిపి నాయకులు

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ నియోజకవర్గంలో టిడిపి, జనసేన పార్టీ కూటమి ఐక్యతను కాపాడుతామని టిడిపి నాయకులు తెలిపారు. మంగళవారం స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి కార్యాలయంలోని ప్రజావేదికలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పిన్నమనేని బాబ్జీ. రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి,కామేపల్లి తులసిబాబులు మాట్లాడుతూ నాగవరప్పాడు సెంటర్లోని జనసేన జెండా దిమ్మ ధ్వంసానికి దారం నరసింహారావు చేసిన ప్రయత్నాన్ని ఖండిస్తున్నామన్నారు. నరసింహారావుపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా అధ్యక్షులు మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు కంచర్ల సుధాకర్, పంద్రాజు సాంబయ్య, పట్టపు చిన్న, తదితరులు పాల్గొన్నారు.

హిందీ గెస్ట్ లెక్చరర్ పోస్ట్‌కి దరఖాస్తులు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హిందీ గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తులు దాఖలు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కేవీవీఎస్‌పి ప్రసాదశాస్త్రి మంగళవారం తెలిపారు. యు.జి.సి గుర్తింపు పొందిన యూని వర్సిటీ నుంచి ఎంఏ హిందీలో 50% మార్కులతో ఉత్తీర్ణత చెందిన వారు దరఖాస్తుల చేసుకోవచ్చని పేర్కొన్నారు. 23వ తేదీ సాయంత్రం నాలుగు గంటల లోపుగా దరఖాస్తులు కాలేజీలో అందజేసి 24వ తేదీన మచిలీపట్నం లేడీ యాం ప్తిల్ ప్రభుత్వ జూనియర్.కళాశాలలో మధ్యాహ్నం 2 గంటలకు జరిగే ఇంటర్వ్యూ మరియు డెమోకు హాజరుకావాలని వివరించారు.

సోనీ నుంచి బ్రావియా9 4కె టెలివిజన్ సిరీస్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): తమ అత్యాధునిక ఎక్స్ఆర్ బ్యాక్‌లైట్ మాస్టర్ డ్రైవ్‌తో లోడ్ చేయబడిన తాజా ఫ్లాగ్‌షిప్ మినీ ఎల్ఈడి టెలివిజన్ సిరీస్ బ్రావియా9ను ఆవిష్కరించినట్లు సోనీ ఇండియా వెల్లడించింది. అధునాతన ఏఐ ప్రాసెసర్ ఎక్స్ఆర్ శక్తివంతమైన, ఈ అత్యాధునిక టెలివిజన్ సిరీస్ అసమానమైన లీనమయ్యే అనుభవాన్ని అందించడానికి రూపొందించబడింది. కొత్త బ్రావియా9 సిరీస్ 189 సెం.మీ. (75), 215 సెం.మీ. (85) స్క్రీన్ పరిమాణంలో అందుబాటులో ఉంటుంది. బ్రావియా9 సిరీస్‌లోని అధునాతన ఏఐ ప్రాసెసర్ ఎక్స్ఆర్ దృష్టి, ధ్వని యొక్క మానవ అవగాహనను అర్థం చేసుకోవడం ద్వారా వీక్షణను విప్లవాత్మకంగా మారుస్తుంది.

నగరంలో 'ఆయ్ చిత్ర బృందం' సందడి

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: నగరంలో ఆయ్ చిత్ర బృందం సందడి చేసింది. ఈ చిత్రం విడుదలైన అన్ని చోట్ల పాజిటివ్ టాక్ తో బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ సృష్టిస్తోందనీ చిత్ర కథ నాయకుడు నార్నే నితిన్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఆంధ్ర,తెలంగాణ ప్రాంతాల్లో సక్సెస్ టూర్ నిర్వహిస్తున్నామని చెప్పారు. నగరంలోని ఎస్ ఎస్ఎస్‌పాక ఇడ్లీ హోటల్లో టిఫిన్ చేసిన ఆయ్ చిత్ర హీరో నార్నే నితిన్, హీరోయిన్ నయన్ సారిక కాసేపు మీడియాతో ముచ్చటించారు. చిత్రం యొక్క విజయోత్సవాన్ని పంచుకున్నారు. అనంతరం చిత్ర హీరోయిన్ నయన్ సారిక మాట్లాడుతూ... ఆయ్ చిత్రం విజయవంతం కావడం సంతోషంగా ఉందనీ అన్నారు. చిత్రంలో తాను తెలుగింటి అమ్మాయిలా కనిపించాననీ చిత్రాన్ని వీక్షించి సక్సెస్ చేసిన ప్రేక్షకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసారు.

నగరంలో సీతారామ సిత్రాలు చిత్ర యూనిట్ సందడి



విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట: నగరంలో సీతారాం సిత్రాలు చిత్ర యూనిట్ సందడి చేసింది. పాత రోజులను గుర్తు చేస్తూ పెళ్లి,వీసీఆర్ క్యాసెట్ పై అల్లిన ఒక అందమైన ప్రేమ కథ చిత్రమే సీతారాం సిత్రాలు అని ఈనెల 30న విడుదల కానున్న ఈ చిత్రాన్ని ఆదరించాలని చిత్ర హీరో లక్ష్మణ్ ప్రేక్షకులను కోరారు. బందర్ రోడ్ లోని ఒక హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హీరో లక్ష్మణ్ మాట్లాడుతూ తాను సాఫ్ట్‌వేర్ ఇంజనీర్గా పనిచేస్తున్న సమయంలో చిత్ర దర్శకుడు నాగ శశిధర్ రెడ్డి చెప్పిన కథ విని వెంటనే హీరోగా నటించేందుకు అంగీకరించినట్లు చెప్పారు. విలేకరుల సమావేశంలో దర్శకుడు నాగ శశిధర్‌రెడ్డి, చిత్ర సహనిర్మాత పవన్ రాజు, చిత్ర యూనిట్ సభ్యులు మహమ్మద్ సలీం, ఇర్ఫాన్, బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్ర ప్రసాద్ మృతితో పెద్దను కోల్పోయాం : జస్టిస్ కిరణ్మయి

రాజేంద్రప్రసాద్ (ఫైల్)

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం లోని బార్లపూడి గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించిన మాజీ సర్పంచ్ కోనేరు రాజేంద్రప్రసాద్ (బుల్లిబాబు) (86) మృతితో తమ కుటుంబాలు పెద్దను కోల్పోయాయని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మండవ కిరణ్మయి గద్గద స్వరంతోఆవేదన వ్యక్తం చేశారు. కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న రాజేంద్రప్రసాద్ ఆదివారం సాయంత్రం మృతి చెందారు. స్వగ్రామమైన బార్లపూడిలో ఆయన మృతదేహాన్ని తీసుకొచ్చారు. మంగళవారం ఉద యం ఆమెసందర్శించి పూలమాలలు నివాళులు అర్పించారు. ఆమె తన సమీప బంధువైన రాజేంద్ర ప్రసాద్ మృతి చెందిన సమాచారాన్ని తెలుసుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈయన పెద్ద కుమారుడు అమెరికాలో ఉండటంతో మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు. 10 సంవత్సరాలపాటు సర్పంచ్గా పనిచేసి గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించినరాజేంద్ర ప్రసాద్ ప్రస్తుతం కూచిపూడి లోని రవి ప్రకాష్ సిలికానాంధ్రసంజీవిని వైద్యాలయం సలహా మండలి సభ్యులుగా, మొవ్వ మండల రెడ్ క్రాస్ సొసైటీ జీవితకాల సభ్యునిగా కొనసాగుతున్నారు. ఈయనకు కొడుకులు శ్రీనివాస్ (యూఎస్ఏ), లక్ష్మణ తో పాటు కోడళ్ళు, కుమార్తె పద్మ తులసి, అల్లుడు మనవలు ,మనవరాళ్ళు ఉన్నారు. ఈయన మృతి సమాచారం తెలుసుకొన్న సంజీవిని వైద్యాలయం చైర్మన్ డాక్టర్ కూచిభొట్ల ఆనంద్, ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం అలాగే వైద్యాలయం ఏవో జొన్నలగడ్డ హనుమకుమార్, సభ్యులు పాల్గొని రమేష్ బాబు,రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బెల్లంకొండ వెంకటేశ్వరరావు, సభ్యులు దోనేపూడి శివరామయ్య, మద్దాల కామేశ్వరరావు, వైద్యాలయం సహాయ ఏవో నిమ్మగడ్డ సూర్య ప్రకాష్ తదితరులు నివాళులర్పించారు.

నిందితులను శిక్షించాలి

విశాలాంధ్ర-దాచేపల్లి: కోల్ కత ఘటనకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని పల్నాడు బలహీన వర్గాల ఐక్య వేదిక నాయకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మంగళవారం వారంతా రోడ్డెక్కి నిరసన ప్రదర్శన చేశారు. బాధిత కుటుంబానికి తగిన న్యాయం చేయాలని కోరారు. ఇటువంటి సంఘటనలు మరోసారి జరగకుండా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఐక్య వేదిక నాయకులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

వెంకటేశ్వరరావు కుటుంబానికి సాయం

విశాలాంధ్ర-తాడేపల్లి : ఎంటీఎంసీ పరిధిలోని ఇప్పటం గ్రామానికి చెందిన మోర్ల వెంకటేశ్వరరావు(44) జీవనోపాధి కోసం తాడి చెట్టుపైకి ఎక్కి తాటాకులు కోస్తూ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో చనిపోయారు. ఈ సందర్భంగా మంగళవారం ఏపీసీపీడీసీఎల్ సంస్థ తరపున ఆయన భార్య ఎం.లక్ష్మికి రూ.5 లక్షల నగదును బ్యాంకు ఎకౌంట్‌లో జమ చేయడం జరిగిందని మంగళగిరి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ అక్కల సత్యనారాయణ తెలిపారు.

మండల బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా కృపారావు

విశాలాంధ్ర-తాడికొండ : మండల బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా గరికపాడు గ్రామానికి చెందిన మల్లవరపు కృపారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మోతడకలో మంగళవారం బీజేపీ మండల సమావేశం జరిగింది. అలాగే ఓబీసీ మండల అధ్యక్షులుగా నాంచార య్యను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు కంతేటి బ్రహ్మయ్య, మండల అధ్యక్షులు మంచికల పూడి గంగాధర్, పార్టీ నాయకులు షేక్ బిలాల్, ప్రకాష్ రావు, గుంటుపల్లి కృష్ణ, అంబటి శివయ్య పాల్గొన్నారు.

వైద్యురాలిపై హత్యాచార ఘటనకు నిరసనగా ఫార్మసీ విద్యార్థుల ర్యాలీ

విశాలాంధ్ర-మంగళగిరి : కోల్‌కతాలోని ఆర్జీ కర్ హాస్పటల్లో వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటనకు, మహిళలపై జరుగుతున్న ఘోరాలకు నిరసనగా మంగళవారం మంగళగిరి ఆత్మకూరులోని నిర్మల ఫార్మసీ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని కళాశాల కరస్పాండెంట్ రెవరెండ్ సిస్టర్ నిర్మల జ్యోతి ప్రారంభించారు. బాలికలను-పుట్టనిద్దాము, బాలికలను బతకనిద్దాం బాలికలను ఎదగనిద్దాం, బాలికలను చదవనిద్దాం, కాపాడుదాం, మహిళల హక్కులను కాపాడుదాం అంటూ ప్లకార్డులతో నినాదాలు చేస్తూ కళాశాల నుంచి ఆత్మ కూరు జంక్షన్ వద్ద మానవహారంగా ఏర్పడి నిరసన తెలియ జేశారు. అనంతరం ర్యాలీగా మంగళగిరి గాలిగోపురం వద్ద నుంచి అంబేద్కర్ సెంటర్ మీదుగా పాత బస్టాండ్ వరకు జరిగింది. అంబేద్కర్ బొమ్మ సెంటర్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ప్రజలను చైతన్యపరుస్తూ డాక్టర్ స్పందన ప్రదర్శించిన

ఏకపాత్రాభినయం విద్యార్థులను, ప్రజలను ఆకట్టుకుంది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.పాముల రెడ్డి, కళాశాల సోషల్ మీడియా సెల్ సమన్వయకర్త డాక్టర్ షేక్ ఆశా బేగం, జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ రేఖా నరేష్ బాబు, ఆర్.నరసింహ నాయక్, మానవ వికాస మండలి కన్వీనర్ ఆర్.కృష్ణార్జునరావ్, భారత సేవా ట్రస్ట్ సభ్యులు సాయి, కళాశాల విభాగాధిపతులు, స్టూడెంట్ కోఆర్డినేటర్స్ రేవంత్ సాయి, అమూల్య, దీక్షిత, లోకేశ్వరి, కేదారేశ్వరి, రమ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సాంఘిక నాటకరంగ కరదీపిక కన్నెగంటి నాసరయ్య

విశాలాంధ్ర, తెనాలి : సాంఘిక నాటకరంగ కరదీపిక కీ.శే. కన్నెగంటి నాసరయ్య అని పలువురు వక్తలు నివాళులర్పించారు. సాంఘిక నాటకరంగ కృషీవలుడు కీ.శే. కన్నెగంటి నాసరయ్య 16వ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక గాంధీనగర్‌లోని సీపీఐ కార్యాలయంలో మంగళవారం జరిగిన సభలో పలువురు ఆయన చేసిన సేవలకు కొనియాడారు. సినీ దర్శకుడు దిలీప్‌రాజా మాట్లాడుతూ కన్నెగంటి నాసరయ్యతో రంగస్థలంపై నాటకాలు ప్రదర్శించిన అనేకమంది కళాకారులు తరువాతి కాలంలో సినీ రంగంలో రాణించారని అన్నారు. నాసరయ్య బుర్రకథ దళాన్ని స్థాపించి అనేక ప్రదర్శనలిచ్చారు. దశాబ్దాల కాలంపాటు సాంఘిక నాటక రంగానికి నాసరయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని దిలీప్‌రాజా అన్నారు. పట్టణ రంగస్థల కళాకారుల సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు గరికపాటి సుబ్బారావు మాట్లాడుతూ అవిభక్త ఆంధ్రప్రదేశ్‌లో సాంఘికనాటికల పరిషత్ పోటీలలో పాల్గొని అనేక

బహుమతులను గెలుచుకున్న నాసరయ్య అనేకమంది కళాకారులను రంగస్థలానికి పరిచయం చేశారన్నారు. కన్నె గంటి మధు, కన్నెగంటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సభను తన్నీరు శివశంకర్ నిర్వహించారు. కళాకారులు పాతూరి సుబ్రహ్మణ్యం, బెజ్జంకి నాగమణి, హైమవతి, బొల్లిముంత కృష్ణ, లక్కరాజు లక్ష్మణరావు, రంగిశెట్టి రమేష్, దీపాల సుబ్రహ్మణ్యం, పందిటి సుబ్బారావు, వినుకొండ శ్రీరామమూర్తి, ఆర్ అండ్ బి రాజు, చందు సుబ్బారావు, చిత్తూరి సీతారామయ్య, మాదల కోటేశ్వరరావు, కన్నెగంటి గోపయ్య, కొండముది రమేష్ తదితరులు ప్రసంగించారు.

'అన్న క్యాంటీన్ల' పేరుతో దోచుకుంటున్న టీడీపీ నేతలు: శ్రీనివాసరెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అన్నం పెట్టే కార్యక్రమాన్ని ఎవరు చేపట్టినా అభినందించాల్సిందేనని, అయితే రాష్ట్ర వ్యాప్తంగా 'అన్న క్యాంటీన్లు పెట్టి టీడీపీ నేతలు దోచుకుంటున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాదిరెడ్డి శ్రీనివాసరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం వైఎస్ జగన్ పేదలకు రూ.2,84 వేల కోట్లు నేరుగా వారి అకౌంట్‌లో వేసినపుడు జగన్‌రెడ్డి సొంత డబ్బులు ఇచ్చాడా ఏంటి? రూ.10లు ఇచ్చినట్టే ఇచ్చి రూ.90 దోచుకున్నారని ఆరోపించిన టీడీపీ నేతలు ఇప్పుడు చేస్తున్నది ఏంటని ప్రశ్నించారు. అన్న క్యాంటీన్లను నారా కుటుంబం, నందమూరి కుటుంబం తమ జేబులో డబ్బులతో నడుపుతున్నట్లు అన్న క్యాంటీన్లకు పచ్చ రంగులు, నాలుగుడుగుల కటౌట్లు ఏర్పాటు చేశారని ఆయన విమర్శించారు. ధార్మిక కార్యక్రమాలు నిబద్ధతతో నిర్వహించే అక్షయ పాత్ర సంస్థ వారు రూ.34లకే భోజనాన్ని అందిస్తుంటే సీబీఎన్ తన అనుయాయులకు మాత్రం రూ.90 చెల్లిస్తున్నారంటే ప్రజల సొమ్ము ఎంత దోచుకుంటున్నారో అర్ధమవుతుందని అన్నారు. టీడీపీ నేతలు 'అన్న క్యాంటీన్ల' పేరుతో లెక్కకు మించి చందాలు వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

రైలు ఢీకొని ఒకరి మృతి

విశాలాంధ్ర- పిడుగురాళ్ల: శ్రీనివాస నగర్ కాలనీ మొండి గేటు వద్ద గుర్తు తెలియని రైలు ఢీకొని వ్యక్తి మృతి. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం రాత్రి గుర్తు తెలియని రైలు బండి జానపాడు రైల్వే ట్రాక్ సమీపంలోని శ్రీనివాస కాలనీ మొండిగేట్ వద్ద ఒక వ్యక్తిని ఢీ కొనగా అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. వచ్చిన సమాచారం మేరకు మృతిచెందిన వ్యక్తి స్థానికుడు కానట్లు తెలిసింది. మృతుని వయస్సు సుమారు 45 సంవత్సరాలు ఉంటుందన్నారు. మృతునికి సంబంధించిన వారు స్థానిక రైల్వే పోలీసులను సంప్రదించాలని కోరారు.

జీజీహెచ్‌లో క్లిష్టమైన ఆపరేషన్ విజయవంతం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కామెర్లు..ఒళ్ళంతా దురద.. పసుపు పచ్చని మూత్రం.. తెల్లగా మల విసర్జన వ్యాధితో బాధపడుతున్న పేషంట్‌కు గుంటూరు ప్రభుత్వ సమగ్ర (జీజీహెచ్)సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజి వైద్యులు రూ.10 లక్షల విలువ గల వైద్యాన్ని ఉచితంగా ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఆపరేషన్ చేశారని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. మంగళవారం శుశ్రుత హాలులో సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజి విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కోటి వెంకటేశ్వరరావుతో కలిసి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ ఆపరేషన్ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఏలూరు జిల్లా, పెదవేగి మండలం, అమ్మపాలెంకు చెందిన కేతవరపు ఆంధ్రియ్య కామెర్ల వ్యాధితో ఈ నెల 6వ తేదీన జీజీహెచ్‌కు వచ్చారు. వ్యవసాయ కూలి పనులు చేసుకునే పేషంట్‌కు వివిధ పరీక్షలు చేసి పాంక్రియాటిక్ క్యాన్సర్ వ్యాధిగా వైద్యులు

గుర్తించారు. ఈ ఆపరేషన్‌లో ప్రేగులను అయిదు చోట్ల జత చెయ్యాలి. ఏమాత్రం ఒక ప్రేగు అతుక్కుకోక పోయిన పేషంట్ ప్రాణాలకే ప్రమాదం ఏర్పడుతుంది. ఆలాంటి క్లిష్టమైన ఆపరేషన్‌ను 7 గంటల పాటు ఆపరేషన్ చేసి ఎక్కడ ఇబ్బందులు లేకుండా ప్రేగులను జత చేసుకుంటూ విప్పల్స్ ఆపరేషన్‌ను విజయవంతం చేసినట్లు అయన వివరించారు. ఈ ఆపరేషన్ చేయాలంటే ప్రైవేట్ ఆసుపత్రిలో రూ.10 లక్షలకు పైగా ఖర్చవుతుందని, అలాంటి ఆపరేషన్‌ను ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచితంగా ఆపరేషన్ చేసినట్లు ఆయన చెప్పారు. ఆపరేషన్ చేసిన డాక్టర్ కోటి వెంకటే శ్వరావు, మత్తు వైద్యులు పోలయ్యను సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్ అభినందించారు. ఈ ఆపరేషన్‌కు 7 గంటల సమయం పట్టిందని డాక్టర్ కోటి వెంకటేశ్వరరావు చెప్పారు. ఏమాత్రం కొద్దిగా నిర్లక్ష్యం చేసిన పేషంట్ ప్రాణానికే ముప్పు ఏర్పడేదని ఆయన అన్నారు. జీజీహెచ్‌లో ఆపరేషన్ చేస్తే బ్రతకడం కష్టమని కొంతమంది చెప్పడంతో ఆసుపత్రి నుంచి వెళ్లిపోయాయనని పేషంట్ ఆంధ్రియ్య చెప్పారు. అయితే తాను తీసుకున్న నిర్ణయం సరైంది కాదని భావించి తిరిగి గుంటూరు జీజీహెచ్‌కి వచ్చి ఆపరేషన్ చేయించుకుని సంతోషంగా ఇంటికి వెళుతున్నానని పేషంట్ చెప్పా రు. జీజీహెచ్ వైద్యులకు పేషంట్ కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రపంచ దోమల దినోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర, తెనాలి : తెనాలి పట్టణంలో గల సహాయ మలేరియా అధికారి కార్యాలయం నుండి ప్రపంచ దోమల దినోత్సవ ర్యాలీని ఉప వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఈరుగుల అన్నపూర్ణ ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ మలేరియా వ్యాధి ఆడ అనాఫిలిస్ దోమ కాటు వలన ఒకరి నుండి మరొకరికి వ్యాపిస్తుందని 1897 ఆగష్టు 20వ తేదీన సర్ రోనాల్డ్ రాస్ శాస్త్రవేత్త ప్రపంచానికి తెలియజేశారని, వీరికి నోబుల్ బహుమతి లభించిందని చెప్పారు. జిల్లా మలేరియా అధికారి తలాటం మురళీ కృష్ణ సుబ్బరాయనం మాట్లాడుతూ సర్ రోనాల్డ్ రాస్ అనేక పరిశోధనలు చేసి నీటి నిల్వల వలన దోమల సంతతి పెరుగుతుందని, దోమల పేగులో మలేరియా సైకిల్ యొక్క వివిధ దశలను గుర్తించి లోకానికి చాటిచెప్పారన్నారు. ప్రస్తుతం మలేరియా నిర్మూలనకు చేరువ దశలో ఉన్నామని 2030 నాటికి మలేరియా రహిత భారతదేశం కావాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నామని చెప్పారు. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కారుమూరు హెలె నిర్మల, ఎస్ఆర్‌బి, మార్తా నర్సింగ్ కాలేజ్ విద్యార్థినీ విద్యార్థులు, మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాల ఎన్‌సిసి విద్యార్థులు, వార్డు సెక్రెటరీస్, ఆశాకార్యకర్తలు, మలేరియా ఫైలేరియా సిబ్బంది పట్టణ ప్రధాన వీధులలో ర్యాలీలో మలేరియాపై అవగాహన కల్పించారు. అందె బాలచంద్రమౌళి, బెల్లంకొండ వెంకట్, ధరావత్ రాజునాయక్, చిరసాని ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

గుంటూరు టౌన్, శ్యామలానగర్, 6వ లైన్ ఎక్సటెన్షన్, డోర్ నెంబర్.2-14-117/30 ఏ కాపురస్తులు గణపా శ్రీధర్ రెడ్డి గారి కుమారుడు గణపా సాయి రాఘవ రెడ్డి అను నేను మరియు HANS-DIETER STR-22, 88709, BODENSEEKRIES, MEERSBURG, BADEN-WUERTTEMBERG, GERMANY కాపురస్తులు మేయర్ థామస్ గారి కుమార్తె మేయర్ పౌలా అను మేము ఇరువురము కలసి ఎం.యస్.ఆర్ కన్వెన్షన్ హాల్, ఏ.టి. అగ్రహారం, గుంటూరులో ది.07-08-2024వ తేదీన హిందూ సాంప్రదాయము ప్రకారము పెద్దల సమక్షంలో వివాహము చేసికొనియున్నాము. మా వివాహము పై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరము ఉన్న యెడల శ్రీ నల్లపాడు సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయము నందు 30 రోజుల లోగా తెలియచేయగలరు.

ఇట్లు
గణపా సాయి రాఘవ రెడ్డి, మేయర్ పౌలా

LOSS OF PASSPORT & VISA (USA)

I, **TATIREDDY VENKATA RAMANA** W/o **TATIREDDY VENKATESH**, age: 36 Years, R/o Reddy Palem Village, Pedakodamagundla, Karempudi Mandal, Palnadu District have lost my original **PASSPORT NO. L4720522 and VISA (USA) NO. L2479478 (Control No 20161760190001-Type of Visa B1/B2)**. The loss occurred while traveling from Nagireddypalem to Bellamkonda on **17.08.2024**, at 3 PM by two-wheeler. If anyone finds it, please contact me at the above address.

డాక్యుమెంట్స్ పోయినవి

జెట్టికృష్ణకుమారి, భర్త సత్యనారాయణ, డోర్ నెం:9-245/ఏ, అంగళకుదురు, తెనాలి (మండలం) గుంటూరు(జిల్లా) అనువారికి సంబంధించిన అంగళకుదురు గ్రామ డి. **నెంబరు 71-7 లోయ 397 చదరపు గజాలు** భూమి తాలూకా ఒరిజినల్ డాక్యుమెంట్స్ (**జెట్టి సత్యనారాయణ, తండ్రి పెదవెంకయ్య పేరిటిన గల 715/98)** అంగళకుదురులో ఫోటోస్టాట్‌కు వెళ్ళుచుండగా బండినుండి జారిపోయినవి. కావున ఎవరికైన దొరికినచో దయచేసి తెలుపగలరు. తగిన బహుమతి ఇవ్వబడును.
సెల్ నెంబర్ : **9030305212**

NOTICE

IN THE COURT OF THE II ADDL. DIST. JUDGE: GUNTUR
I.A.No.1334/2023 in O.S.No.419/2016

Between:
Devarapu Leena, being minor rep. by her natural guardian mother Devarapu Srilatha.
...Petitioner/ Plaintiff
And
Devarapu Darwin and Others.
...Respondents/ Defendants

To,
R-4: Arthimalla Jagadish Babu, S/o.Venkateswara Rao, R/o.D.No.1-25, Kambhampadu Post, Peda Kurapadu(Md), Palnadu Dist.,
R-5: Jetty Sridevi, W/o.Doppalapudi Nageswara Rao, R/o.D.No.1382, Vivekananda Colony, Civil Lines, Jhansi, Uttar Pradesh.
R-6: Manne Venugopala Rao, S/o.Venkata Krishna Rao, R/o.D.No.17-7-28/A, Islampet, Tenali Town, Guntur(Dt).
R-7: Jasti Dhana Lakshmi, W/o.Eswara Vara Prasada Rao, R/o.Falt No.301, Block-D, Satyanarayana Enclave, Madinaguda, Hyderabad, Telangana State.
R-10: Danda Brahmanandham, S/o.Kotaiah, R/o. D.No.1399, Golden Colony Street Magappairpet, Chennai, Tamilnadu State,
R-12: Danda Venkata Krishna Rao, S/o.Satya Nara Yana, R/o.D.No.12-8-13/A, Prakash Nagar Narasa Raopet Town, Palnadu District
R-13: Pamala Suprabath Reddy S/o.Rajagopala Reddy, R/o. Flat No.204, Mayuri Nandana Apartment, Gujjanagundla, Guntur
R-14: Tripuraneni Syamalamba, W/o.basava Punnaiah, R/o. Flat No.502, Balaji Heights, A Block, Saraswathi Nagar, Nellore District
R-15: Ravi Basavalah, S/o.Sivaji, R/o.Mulpuru Village, Amruthaluru Mandal, Guntur District
R-16: Kodali Siva Nageswara Rao, S/o.Pamaiah, R/o.D.No.15-13-123, Gandhi Nagar, End of RTC Colony, Guntur.G Santha Kumar, Advocate for Petitioner/ Plaintiff, Arundel Pet, Guntur.

పైనెంబరు ఐ.ఏ.లో రెస్పాండెంట్లు అయిన మీకు నోటీస్లు నిమిత్తం పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియ జేయుమని కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పైన ఉదహరించిన రెస్పాండెంట్స్ ది.27-08-2024న ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారిఎదుట హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

G. SANTHA KUMAR,
Advocate for Petitioner/ Plaintiff, Arundelpet, Guntur.

నేరస్తుల పాలిట సింహ స్వప్నం 'రెడ్ బుక్(షాడో టీం)' సినిమా

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: నేషనల్ ఎంటర్టైన్మెంట్స్ ఆధ్వర్యంలో రూపుదిద్దుకోబోతున్న "రెడ్ బుక్(షాడో టీం) సినిమా దర్శకులు నర్రా శివనాగు ఎంపీ, కేంద్ర గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను సోమవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సినిమా పూర్వాపరాలను వివరించారు. నేరాలు చేసేటప్పుడు ప్రతి ఒక్కరూ హీరోలేనని అయితే ఇల్లీగల్ క్రిమినల్ హీరోలంతా లీగల్ గా జీరోలయ్యే లా తమ సినిమా రెడ్ బుక్ (షాడో టీం) ఉంటుందని అన్నారు. "రెడ్ బుక్(షాడో టీం)" రాజకీయ నాయకుల అవినీతి అధికారుల పాలిట సింహ స్వప్నంలా మారాలని మంత్రి పెమ్మసాని పేర్కొన్నారు. మంత్రిని కలిసిన వారిలో కాట్రగడ్డ రామకృష్ణ, ఏనుగుల రమణ తదితరులున్నారు.

రోడ్డు ప్రమాదం కేసులో నిందితుడి అరెస్ట్

విశాలాంధ్ర-మంగళగిరి: 2018లో జరిగిన రోడ్డు ప్రమాదం కేసులో నిందితుడు బ్రహ్మయ్యను అరెస్ట్ చేసినట్లు మంగళగిరి రూరల్ ఎస్ఐ సిహెచ్ వెంకట్ తెలిపారు. బ్రహ్మయ్య కడపకు చెందిన వ్యక్తి 2018వ సంవత్సరంలో మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్ యాక్సిడెంట్ కేసులో ముద్దాయిగా ఉన్నాడు. అప్పటినుంచి ముద్దాయి ఇంతవ రకూ కోర్టుకు వాయిదాల నిమిత్తం హాజరుకాకపోవడంతో కోర్టు వారు ముద్దాయిపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేయడంతో మంగళవారం కడప వెళ్ళి సదరు ముద్దాయిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా కోర్టు వారు బ్రహ్మయ్యకు 15 రోజుల రిమాండ్ ఇవ్వడం జరిగిందని రూరల్ ఎస్ఐ సిహెచ్ వెంకట్ వెల్లడించారు.

సీఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు

విశాలాంధ్ర-పెదకాకాని: నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన టీవీ నారాయణస్వామిని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంతేటి యల మందరావు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలసి సీఐకి బొకే, శాలువాతో అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాంతిభద్రతలను కాపాడాలని, డ్రగ్స్ తీసుకుంటున్న యువతను చెడు అలవాట్ల నుంచి కాపాడాలని, ప్రభుత్వ పాఠశాలల వద్ద త్రిబుల్ రైడింగ్, అమ్మాయిలను ర్యాగింగ్ చేస్తున్న వారిని అదుపు చేయమని కోరారు. అలాగే ఫిర్యాదుతో స్టేషన్‌కు వస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలకు తక్షణమే వారి సమస్యలపై న్యాయం చేయాలని సీఐను కోరారు. ఈ కార్యక్రమంలో పెదకాకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంతేటి యలమందరావు. అగతవరపాడు మాజీ సర్పంచ్ తుమ్మ చిన్న పోల్ రెడ్డి, మంచాల నాగేంద్రం, గంగవరపు మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

పేదల భూములు కొల్లగొట్టిన వైసీపీ పెద్దలు

విశాలాంధ్ర-చిలకలూరిపేట: భూమి లేని పేదల జీవనోపాధికి గత ప్రభుత్వాలు పంపిణీ చేసిన అసైన్డ్ ల్యాండ్స్ ను కూడా వైసీపీ నేతలు వదలలేదని, ప్రతి అవకాశాన్ని తమకు అనుకూలంగా మార్చుకొన్న వైసీపీ నేతల నుంచి భూములను స్వాధీనం చేసుకోవాలని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి కోరారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ పేదలకు ఇచ్చిన ఎసైన్డ్ భూములను వైసీపీ పెత్తందార్లు దర్జాగా దోచేశారని,. యాజమాన్య హక్కుల కల్పనపై గత వైకాపా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడానికి ముందే అమాయక పేదల నుంచి చౌకగా కొనేసి, తమ ఆధీనంలోకి తెచ్చేసుకున్నారని ఆరోపించారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర-గురజాల: పట్టణంలోని కారంపూడి రోడ్‌లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం కలెక్టర్ అరుణ్ బాబు ఆధ్వర్యంలో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. హాస్పటల్‌లో సౌకర్యాలు, సిబ్బంది పనితీరుపై రిజిస్టర్ చెక్ చేసి రోగులను అడిగి తెలుసుకున్నారు. వార్డులో తనిఖీచేపట్టి కొన్ని వార్డుల్లోని రూముల్లో లైట్లు, ఫ్యాన్లు లేకపోవడంతో వెంటనే సంబంధిత సిబ్బందికి తగిన సౌకర్యాలు అన్ని కల్పించమని ఆదేశించారు. హాస్పిటల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, వైద్యం కోసం వచ్చేవారికి ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేవిధంగా ఆసుపత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా ఓపిలో ఉన్న పేషెంట్ లను హాస్పిటల్లో సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకి మెరుగైన వైద్యం అందించటమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. ప్రజలు అందాల్సిన ఆరోగ్య భద్రతపై ఎటువంటి నిర్లక్ష్యపాతం చూపిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ తనిఖీల్లో సంబంధిత అధికారులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరానగర్ యూపీహెచ్‌సీకి స్టేట్ క్వాలిటీ అస్సూరెన్స్ అవార్డు

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్రంలో తొలి నేషనల్ క్వాలిటీ అస్సూరెన్స్ స్టాండర్డ్(ఎన్‌క్వాస్) సర్టిఫికెట్ సాధించిన మంగళగిరి గణపతి నగర్‌లోని ఇందిరా నగర్ యూపీహెచ్‌సీకి ఎన్‌హెచ్‌ఎం స్టేట్ క్వాలిటీ అస్సూరెన్స్ డివిజన్ అవార్డు అందజేసింది. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలోని ప్రొఫెసర్ వి.బాలమోహన్ సెమినార్ హాల్లో ఎన్‌హెచ్‌ఎం స్టేట్ క్వాలిటీ అసోసియేషన్స్ డివిజన్ ఆధ్వర్యంలో మంగళవారం సమగ్ర ప్రజారోగ్య ప్రయోగశాల మార్గదర్శకాల కోసం సవరించిన కాయకల్ప అండ్ ఎన్క్వాస్‌పై రాష్ట్ర స్థాయి టీఓటీ ప్రోగ్రామ్ జరిగింది. ఈ సందర్భంగా నేషనల్ హెల్త్ మిషన్ స్టేట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ విజయలక్ష్మి, స్టేట్ క్వాలిటీ ఆఫీసర్ డాక్టర్ రమాదేవి చేతుల మీదుగా ఇందిరానగర్ యూపీహెచ్‌సీ తరుపున హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.అనూష అవార్డు అందుకున్నారు. వారు మాట్లాడుతూ హెల్త్ సెంటర్‌లో 12 రకాల నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ 96.2 శాతం మార్కులతో రాష్ట్రంలోని తొలి యూపీహెచ్‌సీగా ఎన్క్వాస్ సర్టిఫికెట్ సాధించడంలో డాక్టర్ అనూష, సెంటర్ సిబ్బంది కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ ఎన్‌హెచ్‌ఎస్ఆర్‌సీ కన్సల్టెంట్ డాక్టర్ ఆనంద్, ఎన్సీడీసీడీ స్టేట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్యామలాదేవి, స్టేట్ ఫ్యామిలీ క్లినిక్ ఆఫీసర్ డాక్టర్ నిర్మల గ్లోరీ, స్టేట్ క్వాలిటీ కన్సల్టెంట్స్ డాక్టర్ నరేంద్ర, జ్యోతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చేపడుతున్న సామాజిక కార్యక్రమాలు అభినందనీయమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ కొనియాడారు. దాత కందుల వెంకట రెడ్డి సౌజన్యంతో ఫ్రీజర్ బాక్స్‌లను రవాణా చేసేందుకు అవసరమైన వాహనాన్ని ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దాత కందుల వెంకట్ రెడ్డికి సన్మానం చేశారు. ప్రతిభగల పేద విద్యార్థుల పాలిట వరమైన ఎన్ఎంఎంఎస్ పరీక్షకు అవసరమైన శిక్షణ అందించేందుకు ముందుకు వచ్చిన మానవతకు తమ వంతు సహకారం అందజేస్తామని వారు తెలియజేశారు. మానవత ఆధ్వర్యంలో స్థానిక బ్రహ్మానంద రెడ్డి స్టేడియంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంస్థ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ వాకర్స్, అథ్లెట్స్‌తో శాంతి ర్యాలీ చేపట్టారు. మానవహారాన్ని కూడా నిర్వహించారు. పలు సామాజిక సంస్థలు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను తన చక్కటి ఫోటోగ్రఫీతో చిత్రీకరిస్తున్న రాధాకృష్ణను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మానవత చైర్మన్ పావులూరి రమేష్, ప్రెసిడెంట్ కెవిఆర్, సెక్రెటరీ కె.సతీష్, వైస్ ప్రెసిడెంట్ వర్రె సుబ్రహ్మణ్యం, ట్రెజరర్ టీవీ సాయిరాం, సైకం శ్రీనివాసరెడ్డి, టి.తిరుపతి రెడ్డి, ఎన్.సాంబశివరావు, కుమార్, లక్ష్మీనారాయణ, సుధాకర్, అనంతరామయ్య, కార్పొరేటర్ మీరావలి తదితరులు పాల్గొన్నారు.

చేనేత నాయకులు చిమ్మన, అందేలకు నివాళి

విశాలాంధ్ర-మంగళగిరి : చిమ్మన నాగభూషణం 14వ వర్ధంతి, అందే నరసింహారావుల 8వ వర్ధంతి సందర్భంగా మంగళగిరి పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో మంగళవారం నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి చేనేత సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి దొడ్డి ఈశ్వరావు అధ్యక్షత వహించారు. ముందుగా చిమ్మన నాగభూషణం చిత్రపటానికి ఆల్ ఇండియా వివర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు బందారు ఆనంద ప్రసాద్ పూలమాలవేసి నివాళులర్పించారు. అందే నరసింహారావు చిత్రపటానికి సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కోల్‌కతాలో అత్యంత ఘోరంగా హత్య గావించబడిన వైద్యురాలికి నివాళులర్పించారు. విశాలాంధ్ర మాజీ విలేఖరి, చేనేత నాయకులు, చైతన్య గంగా బిరుదాంకితులు చిమ్మన నాగభూషణం, అలాగే రచయిత, దర్శకుడు, పట్టణ కార్యదర్శిగా, చేనేత సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు అందే నరసింహారావు పలువురు చేనేత నాయకులుగా వారు చేసిన సేవలను వక్తలు కొనియాడారు. చిమ్మన, అందే ప్రజల మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారన్నారు. చేనేత కార్మికుల సమస్యల కోసం నిరంతరం పోరాడే వారని అన్నారు. వారి స్ఫూర్తితో రానున్న కాలంలో చేనేత కార్మికుల సమస్యల పరిష్కారా నికై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ప్రజా గాయకుడు అల్లక తాతారావు గేయాలను పాడి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, ఆల్ ఇండియా వివర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పప్పు రాజారావు, ఉపాధ్యక్షులు రామనాథం పరమేశ్వర రావు, రాష్ట్ర సమితి సభ్యులు మండెం సూరి అప్పారావు, బల్ల వెంకటరమణ, అల్లక తాతారావు, అవ్వారు అప్పన్న, చేనేత కార్మిక సంఘం గుంటూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, గజవల్లి వెంకటకృష్ణ, బత్తూరు మోహన్‌రావు, చిన్ని సత్యనారాయణ, దొడ్డి ఈశ్వర రావు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, బాపనపల్లి శ్రీనివాస రావు, గోలి వెంకటేశ్వరరావు, బాపనపల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కోల్‌కతా ఘటనకు నిరసనగా ర్యాలీ

విశాలాంధ్ర-పొన్నూరు: పశ్చిమబెంగాల్‌లోని ఆర్‌జీ కార్ వైద్య కళాశాలలో రెసిడెంట్ వైద్యురాలిపై అత్యాచార ఘటనకు నిరసనగా ఐఎంఏ పిలుపుమేరకు మంగళవారం పొన్నూరు పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు, వైద్యశాలల డాక్టర్లు, సిబ్బంది నిరసన ర్యాలీ నిర్వహించిన నినాదాలు చేశారు. ప్రముఖ డాక్టర్లు మాట్లాడుతూ బాధితురాలి కుటుంబానికి న్యాయం జరగా లని, ఇటువంటి ఘటనలపై ప్రత్యేక చట్టాలు తేవాలని డిమాండ్ చేశారు. నిందితులకు కఠిన శిక్ష విధించాలన్నారు.

రౌడీషీటర్లపై బైండోవర్

విశాలాంధ్ర-మంగళగిరి : రౌడీ షీటర్లు ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనకుండా, సత్ప్రవర్తన కలిగి ఉండాలని రూరల్ ఎస్సై సిహెచ్ వెంకట్ సూచించారు. ఎస్పీ, డీఎస్పీల ఆదేశాల మేరకు మంగళవారం మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల రౌడీషీటర్లందరికీ కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రౌడీషీటర్లు సత్ప్రవర్తన కలిగి ఎలాంటి నేరాలు, అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా ఉండాలని, రౌడీషీటర్ల వద్ద నుంచి ముందస్తు చర్యల్లో భాగంగా ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున బాండ్స్ తీసుకుంటూ, మంగళగిరి తహశీల్దార్ వద్ద బైండోవర్ చేసామని ఎస్సై తెలిపారు.

బాల్య వివాహాలపై అవగాహన

విశాలాంధ్ర-తాడికొండ : ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌వీవీ హైస్కూల్లో మంగళవారం విద్యార్థులకు బాల్య వివాహాలపై సీడీపీఓ పి.ప్రసూన అవగాహన కల్పించారు. బాలికలకు 18యేళ్ల లోపు వివాహాలు చేసుకుంటే జరిగే అనర్థాల గురించి వివరించారు. పూర్తిగా యుక్త వయసు వచ్చినప్పుడు మాత్రమే వివాహాలు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బాల్య వివాహాలపై అవగాహన ఉండాలన్నారు. బాలికలకు విద్య తప్పనిసరన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎన్.శ్రీలత, ప్రధానోపాధ్యాయులు ఏవీ వరప్రసాద్, ఎంపీ సుబ్బాయమ్మ పాల్గొన్నారు.

మహిళ మృతదేహం లభ్యం

విశాలాంధ్ర-పొన్నూరు: మామిళ్లపల్లి అడ్డరోడ్డు వంతెన ప్రక్కన సోమ వారం గుర్తుతెలియని మహిళా మృతదేహాన్ని పొన్నూరు రూరల్ పోలీ సులు కనుగొన్నారు. ఎత్తు సుమారు 4.5, నల్ల జాకెట్టు, మెడలో పసుపు తాడు, పసుపు లంగా ధరించి మృతదేహం సగభాగం కుళ్ళిపోయిందని రూరల్ పోలీసులు తెలిపారు. ఆచూకీ తెలిసినవారు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయాలని సీఐ కోటేశ్వరరావు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామ శాఖల సమావేశాలు నిర్వహించాలి

విశాలాంధ్ర-వినుకొండ: మండలంలో అన్ని గ్రామ శాఖలు ఈ నెలాఖరికల్లా సమావేశాలు నిర్వహించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో శివయ్య భవన్‌లో మంగళవారం పార్టీ వినుకొండ మండల కమిటీ సమావేశం జరిగింది. అధ్యక్షులు ధూపాటి మార్కు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బూదాల మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికై గ్రామ శాఖ కార్యదర్శి పనిచేయాలని, అలాగే అర్హులైన ప్రతి పేదవానికి ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలు వచ్చే విధంగా పనిచేయాలని, అలాగే సీపీఐ 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని డిసెంబర్ 26,2025కి 100 సంవత్సరాలు అడుగుపెడుతున్న సందర్భంగా గ్రామ గ్రామాన ఎర్రజెండాలు ఎగురవేసి పండుగ వాతావరణాన్ని కల్పించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సోమవరపు దావీదు, సోమవరపు కోటేశ్వరరావు, అంకారావు, గురవయ్య, సంపెంగుల సామ్సన్, మరియమ్మ, విశ్రాంతమ్మ, పిన్న బోయిన వెంకటేశ్వర్లు, కొప్పరపు మల్లికార్జున, మల్లవరపు గురుస్వామి, కత్తి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ పీఠం నందు చండీహోమం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక ఏటీ అగ్రహారం '0' లైను నందు గల శ్రీ విశ్వకర్మ పీఠం నందు శ్రీ విశ్వకర్మ పీఠం, పీఠాధిపతులు యోగి మహేశ్వరానంద చేతుల మీదుగా శ్రావణ పౌర్ణమి పున్నమి ఘడియలలో అమ్మవారికి చండీ హోమం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మనం నిర్వహించే పూజ పునస్కారములు భక్తితో నిర్వహిస్తే ప్రతి ఒక్కరూ రానున్న ప్రకృతి విపత్తుల నుండి బయటపడవచ్చు అని తెలియపరిచారు. లోక కళ్యాణార్థమై శ్రీ విశ్వకర్మ పీఠం ద్వారా అనేక హోమములు నిర్వహిస్తున్నట్లు కార్య నిర్వాహకులు ధనలక్ష్మి తెలియజేశారు. అమ్మదయ ఉంటే అన్ని ఉన్నట్లే అనే భావనతో అందరూ సుఖసంతోషాలతో భోగభాగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారి వేడుకున్నారు. అనంతరం వేంచేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

చిరంజీవి ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: పద్మ విభూషణ్, మెగాస్టార్ చిరంజీవి ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అఖిల భారత చిరంజీవి యువత రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల రవీంద్రబాబు ఆకాంక్షించారు. చిరంజీవి జన్మదిన వారోత్సవాలలో భాగంగా ఆరవ రోజు అఖిల భారత చిరంజీవి యువత రమణ స్వామి నాయుడు, మేకల రవీంద్ర బాబు సంయుక్త ఆధ్వర్యంలో పొన్నూరు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం లక్ష తమలపాకుల ఆకు పూజ, వేద పండితులచే నిర్వహించినట్టు రవీంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జనసేన నాయకులు మాదాసు అప్పారావు, కోట్ర నాంచారయ్య, దాసరి వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు. జనసేన నాయకులు వెలవర్తి వెంకటేశ్వర్లు, నాయుడు, నాగరాజు, సురేష్, యుగంధర్ నాయుడు, మాదా కళ్యాణ్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

కోల్‌కతా ఘటన హంతకులను ఉరి తీయాలి: రాము

విశాలాంధ్ర-వినుకొండ: దేశవ్యాప్తంగా సంచలనం రేపిన జూనియర్ వైద్యురాలిపై లైంగిక దాడి చేసి హత్య చేసిన నిందితులను వెంటనే ఉరి తీయాలని సీపీఐ వినుకొండ పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము డిమాండ్ చేశారు. పట్టణ పురవీధుల్లో సీపీఐ వినుకొండ పట్టణ సమితి ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థిని విద్యార్థులతో కలిసి ర్యాలీ చేశారు. నర్సరావుపేట రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వరకు వి వాంట్ జస్టిస్ అనే నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశమంతా 78వ స్వతంత్ర వేడుకలు జరుపుకున్నాం. కానీ గాంధీ చెప్పినట్లు అర్ధరాత్రి ఆడపిల్ల ఒంటరిగా తిరిగినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం వస్తుందని ఆయన చెప్పిన మాటను ఒకసారి గుర్తు చేసుకుంటూ బ్రిటిష్ వారి నుండి స్వతంత్రం అయితే గాంధీ తెచ్చారు కానీ మన నల్ల దొరల నుండి ఇంకా స్వతంత్రం రానట్లేనా, ఎక్కడ చూసినా ఆడపిల్లలపై దాడులు జరుగుతున్నాయి. ప్రిన్సిపాల్ ఎందుకు ఆత్మహత్య అని పోలీసులకు చెప్పింది అని అనేక అనుమానాలు దేశ ప్రజల్లో ఉన్నాయని పేర్కొన్నారు. జూనియర్ డాక్టర్ని హతమార్చాడో ఆ ఉన్మాది ఎలా ఇంటికి వెళ్లి ప్రశాంతంగా పడుకున్నాడు అసలు ఆ కిరాతకుడు లోపలికి ఎలా ప్రవేశించాడు. పోలీసులు వెళ్లి అతన్ని ప్రశ్నిస్తే నేనే చేశా మీ ఇష్టం వచ్చినట్టు చేసుకోండి కావాలంటే ఉరేసుకోండి అని అంత ధైర్యంగా ఎలా చెప్పాడు దీని వెనుక ఎంత మంది పెద్దవాళ్ల పిల్లలు ఉన్నారో అన్నది చాలామందిలో ఉన్న సందేహం అన్నారు. నిజా నిజాలను నిగ్గు తేలాల్సిన పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆమె జస్టిస్ కావాలని ర్యాలీలో పాల్గొనడం ఆశ్చర్యం కలిగిస్తుంద న్నారు. ఏది ఏమైనా దేశంలో ప్రతి ఆడపిల్లను కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇకనైనా కళ్ళు తెరిచి ఆడపిల్లలపై జరుగుతున్న లైంగిక వేధింపులపై కఠినమైన చట్టాలను తీసుకువచ్చి వాటిని అమలు చేయాలని దేశ పౌరులు కోరుకుం టున్నారని రాము పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పరపు మల్లికార్జునరావు, బి.జయరాం, బి.అశోక్, ఆంజనేయులు, తారక్, నాగలక్ష్మి, నూరి ప్రసన్న, పెద్ద సంఖ్యలో సాయి డిగ్రీ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

2వ ప్రత్యేక ఆల్ ఇండియా డ్రైవ్ ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : జీఎస్టీ వ్యవస్థ నుంచి నకిలీ బిల్లర్లను తొలగించడానికి..ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడేందుకు అగస్టు 16వ తేదీ నుంచి అక్టోబర్ 15వ తేదీ వరకు భారత ప్రభుత్వం 2వ ప్రత్యేక ఆల్-ఇండియా డ్రైవ్‌ను ప్రారంభించిందని సెంట్రల్ జీఎస్టీ కమీషనర్ సాధు నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం కమిషనర్ సాధు నరసింహారెడ్డి ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ లా సెక్రటరీని కలిసి విజయవాడలో ఒకటి, తిరుపతిలో మరొకటి మొత్తం రెండు కోర్టులను నియమించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా కమిషనర్ సాధు నరసింహారెడ్డి మాట్లాడుతూ పన్ను ఎగవేత ప్రభుత్వ ఖజానాకు పెద్ద ముప్పుగా ఉన్న నేపథ్యంలో కొనసాగుతున్న డ్రైవ్ కేంద్ర, రాష్ట్ర జీఎస్టీ విభాగాల నిరంతర కార్యాచరణగా కొనసాగుతుందన్నారు. గుంటూరులోని సెంట్రల్ జిఎస్టి కమిషనరేట్ కోరినట్లు లా డిపార్ట్‌మెంట్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆగస్టు 2వ తేదీన జారీ చేసిన జీఓఆర్టీ నెంబర్ 635లో 2017, సెంట్రల్ జీఎస్టీ చట్టం, 2017, ఏపీ జీఎస్టీ చట్టం, ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ చట్టం 2017లను ఆర్థిక నేరాల న్యాయస్థానం పరిధిలోకి చేర్చినట్లు తెలిపారు. జీఎస్టీ చట్టాలు, 2017 ఉల్లంఘనలు ఇప్పుడు ఆర్థిక నేరాలలో భాగంగా ఉన్నాయని, నేరస్థులు అరెస్టుకు బాధ్యత వహిస్తారని, తిరుపతి (750 కి.మీ), నెల్లూరు (620 కి.మీ), విజయవాడ (400 కి.మీ) వంటి దూర ప్రాంతాల నుంచి విశాఖపట్నంలో అరెస్టయిన వ్యక్తులను హాజరుపరచడం నిందితులకు, అధికారులకు చాలా కష్టాలను కలిగిస్తుందన్నారు. అలాగే కేసును అనుసరించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన జీఎస్టీ అధికారులు, సాక్షులు తప్పనిసరిగా కోర్టుకు హాజరు కావాలని, లేదా స్టాండింగ్ కౌన్సెల్‌లకు అవసరమైనప్పుడు..ఎక్కువ దూరం ప్రయాణించాల్సి వస్తుందన్నారు. పైన తెలిపిన అభ్యర్థనలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించినట్లు సాధు నరసింహారెడ్డి వెల్లడించారు.

పశు సంపద పెరిగేందుకు అవకాశం..

విశాలాంధ్ర-ఈపూరు : పశువులు ఆరోగ్యంగా ఉండి సరైన సమయంలో ఎదకు వస్తే పశు సంపద పెరిగేందుకు అవకాశం ఉంటుందని రాజుపాలెం పశు సంవర్థక శాఖ సహాయ సంచాలకులు జి.వీరయ్య అన్నారు. జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని కొండ్రముట్ల గ్రామంలో గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఈపూరు పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పయ్యావుల శ్రీనివాసమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీరయ్య హాజరై మాట్లాడుతూ పశువులకు ఎలాంటి వ్యాధులు రాకుండా తీసుకోవలసిన చర్యలు, పాల ఉత్పత్తి పెంపొందించేందుకు మార్గాలు, పచ్చి మేత ప్రాముఖ్యత గూర్చి రైతులకు వివరించారు. శిబిరంలో 35 పాడి పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాలను ప్రత్యేకంగా నిర్వహిస్తారని, ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండ్రముట్ల పశు వైద్యాధికారి వి.గోపాల్ నాయక్, పశు వైద్య సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

హ్యాండ్స్ ఆన్ లైవ్ సర్జికల్ వర్క్ షాప్ నిర్వహణ అభినందనీయం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నరసరావుపేట: కొండవీడు ఈ.ఎన్.టి. హాస్పిటల్‌లో ప్రతిష్టాత్మకమైన హ్యాండ్స్ ఆన్ లైవ్ సర్జికల్ వర్క్ షాప్‌ను నాలుగవసారి విజయవంతంగా నిర్వహించిన డాక్టర్ కంజులజగన్మోహన్ రెడ్డిని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు అభినందించారు. కొండవీడు ఈ.ఎన్.టి హాస్పిటల్ నందు ఈనెల 17వ తేదీ నుండి మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించిన హాండ్స్ ఆన్ లైవ్ సర్జికల్ వర్క్ షాప్ ముగింపు కార్యక్రమం సభలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విశిష్ట అతిథులుగా ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ అబ్జర్వర్ డాక్టర్ పిఎస్ఎన్ మూర్తి, నరసరావుపేట ఐ.ఎం.ఏ ప్రెసిడెంట్ డాక్టర్ రామ లింగా రెడ్డి, సీనియర్ ఈ.యన్.టీ సర్జన్ డాక్టర్ వై.మధుసూదన్, ఏఓఐ తెలంగాణ ప్రెసిడెంట్ డాక్టర్ శేఖర్ రెడ్డిలు పాల్గొన్నారు. ముగింపు సమావేశానికి కొండవీడు ఈ.ఎన్.టి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కంజుల జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షత వహించారు. సభలో రిటైర్డ్ ప్రిన్సిపల్ సిద్ధార్థ కాలేజ్, ఏఓఐ సౌత్ జోన్ ప్రెసిడెంట్, డాక్టర్ పి.ఎస్.ఎన్ మూర్తి మాట్లాడుతూ కార్యక్రమాన్ని మన కొండవీడు ఈఎన్‌టి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జగన్ మోహన్ రెడ్డి చొరవతో, సాహసంతో ఏర్పాటు చేశారని అందుకు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సభలో డాక్టర్ శేఖర్ రెడ్డి, డాక్టర్ నరేంద్ర, డాక్టర్ శ్రీ వర్షిని, డాక్టర్ రామ మోహన రెడ్డి, డాక్టర్ సుధీర్ చంద్ర, డాక్టర్ సుధాకర్, డాక్టర్ బయ్యా సుధీర్, గుంటూరు, కొండవీడు ఈ.ఎన్.టి. హాస్పిటల్స్ సీ.ఈ.వో మస్తాన్ రెడ్డి, డైరెక్టర్ కోటి రెడ్డి, మేనేజర్ మహేష్, అశోక్, ఫార్మసిస్ట్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ జాతీయ సమ్మేళనాలు జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-నరసరావుపేట: పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో మంగళవారం ఏఐటీయూసీ అనుబంధం సంఘం సమావేశం జరిగినది. ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ అధ్యక్షులు ఉప్పలపాటి రంగయ్య జాతీయ సమ్మేళనాల గోడ ప్రతులను ఆవిష్కరించి మాట్లాడుతూ సెప్టెంబర్ 1, 2, 3 తేదీలలో విశాఖ మహానగరంలో జరుగుతున్న ఏఐటీయూసీ జాతీయ సమ్మేళనాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వైజాగ్ స్టీల్‌ను సెయిల్‌లో విలీనం చేయాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, రాష్ట్ర ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికులందరికీ ఈఎస్ఐ, పీఎఫ్‌తో కూడిన భద్రత బోర్డును ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ కార్మికులు, రైస్ మిల్, ఆయిల్ మిల్ కార్మికులు, మున్సిపల్ వర్కర్లు, ఏఐటీయూసీ పల్నాడు జిల్లా విద్యుత్ కార్మికులు శివ నారాయణ, శివ సాయి మున్సిపల్ వర్కర్స్ డేవిడ్, రాజు, రైస్ మిల్ వర్కర్స్ పున్నయ్య, చంద్రయ్య, అబ్రహం, ఆయిల్ మిల్ వర్కర్స్, నాగేశ్వరరావు, మరియు తదితరులు పాల్గొన్నారు.

గాలి వాన బీభత్సం

విశాలాంధ్ర-విజయపురిసౌత్: గాలి వాన బీభత్సం సృష్టించడంతో భారీ వృక్షం ఇళ్లపై పడి సుమారు రూ.1,50,000 ఆస్తినష్టం వాటిల్లిన సంఘటన మాచర్ల మండలం విజయపురిసౌత్‌లో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. గాలి వాన తీవ్రతకు స్థానిక సి టైపులోని 26,27 నెంబర్ గల ఇళ్లపై భారీ వృక్షం పడటంతో ఇళ్ళు ధ్వంసం అయ్యాయి. ఇళ్ల పైకప్పు రేకులతో పాటు ఫర్నిచర్ కూడా ధ్వంసం అయ్యాయి. దీనితో ఇంటి యజమానులు గంటెనపల్లి రమేష్, సిహెచ్ రాజులు నిరాశ్రయులయ్యారు. మంగళవారం రెవెన్యూ అధికారులు ఇళ్లను పరిశీలించి నష్టాన్ని అంచనావేశారు. బాధితులకు న్యాయంచేయాలని స్థానిక ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఊరే మార్క్ డిమాండ్ చేశారు.

వెయిట్ లిఫ్టింగ్‌లో రణధీర్ ప్రతిభ

విశాలాంధ్ర-మాచర్ల: ఈ నెల 18న గుంటూరు జిల్లా తక్కెళ్ళపాడులో జరిగిన ఉమ్మడి గుంటూరు జిల్లా వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో పట్టణంలోని కృష్ణవేణి జూనియర్ కళాశాలకు చెందిన రాచమంటి రణధీర్ యాదవ్ ప్రతిభ కనబరిచాడు. జూనియర్, సబ్ జూనియర్ విభాగం పోటీలో 73 కేజీలు బరువును ఎత్తి ద్వితీయ స్థానాన్ని సాధించాడు. రణధీర్ యాదవ్‌ను కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరామయ్య అభినందించారు. భవిష్యత్తులో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

లోకేష్‌ను కలిసిన రజక వృత్తిదారుల సంఘ నాయకులు

విశాలాంధ్ర-తాడేపల్లి : రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో రజకులపై సామాజిక దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు, సాంఘిక గ్రామ బహిష్కరణలు నిర్వహించడం, రజక మహిళలపై అత్యాచారాలు, హత్యలు కొనసాగడం దుర్మార్గమైన చర్యలని, వాటి నివారణకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నూరు భాస్కరయ్య రాష్ట్ర ఐటీ, కమ్యూనికేషన్, విద్య శాఖ మంత్రి నారా లోకేష్‌ను మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. రజకులకు సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన మంత్రి నారా లోకేష్ ప్రభుత్వంతో సంప్రదించి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సంఘం రాష్ట్ర కోశాధికారి, గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లభాపురం వెంకటేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు బొజ్జ సుబ్బారావు, మంగళగిరి-తాడేపల్లి నగర రజక వృత్తిదారుల సంఘం గౌరవాధ్యక్షులు మోర్తోట సుబ్బారావు, వల్లభాపురం శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం దిశగా అడుగు : ఎమ్మెల్యే మాధవి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: పశ్చిమ నియోజకవర్గంలో ఎప్పటి నుంచో తిష్ట వేసి ఉన్న ప్రజా సమస్యల పరిష్కారం దిశగా కూటమి ప్రభుత్వంలో అడుగులు వేస్తున్నామని శాసన సభ్యులు గళ్ళ మాధవి తెలిపారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజలు పార్టీ నేతలు నుండి వినతులు స్వీకరించారు. ప్రధానంగా గుంటూరు ఉద్యోగ నగర్ డెవలప్మెంట్ అసోసియేషన్ సభ్యులు తమ కాలనీలో పార్క్ అభివృద్ధి చేయాలని, రోడ్లు మరియు డ్రెయిన్లు నిర్మించాలని కోరారు. అదేవిధంగా వి-కన్వెన్షన్ వెనుక గంజాయి బ్యాచ్ రెచ్చిపోతున్నారని, పెట్రోలింగ్ పెంచి తమ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అసోసియేషన్ సభ్యులతో మాట్లాడుతూ గతంలో తాను డివిజన్ పర్యటనకు వచ్చినప్పుడు పార్కును పరిశీలించాలని, రోడ్లు, డ్రెయిన్లు, స్ట్రీట్ లైట్లు తప్పకుండా ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే మాధవి హామీనిచ్చారు.

కూటమి ప్రభుత్వం సంకల్పానికి ప్రకృతి కూడా సహకరిస్తోంది: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: రాష్ట్రంలో ప్రతి చేనుకు నీరు, ప్రతిచేతికి పని అనే లక్ష్యాన్ని నిర్ధేశించుకున్న కూటమి ప్రభుత్వం సంకల్పానికి ప్రకృతి కూడా సహకరిస్తోందని వినుకొండ టీడీపీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆనందం వ్యక్తం చేశారు. చంద్రబాబు వస్తే వానలు పడవన్న వైకాపా తప్పుడు ప్రచారాలకు జోరు వానలో వరుణుడే సమాధానం చెబుతున్నట్లు కనిపిస్తోందన్నారు. స్వల్ప వ్యవధిలోనే రాష్ట్రవ్యాప్తంగా జలాశయాలన్నీ నిండుకుండల్లా మారాయని, పల్లెసీమలన్నీ పచ్చ తోరణంగా మారడం సంతోషంగా అనిపిస్తోందన్నారు. వినుకొండ శ్రీనివాస నగర్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ 38వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన పూర్ణాహుతి కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. వేంకటేశ్వరస్వామికి జీవీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు వారికి వేదాశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణను ప్రారంభించి స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ భగవంతుడు దయతో ఈ ఏడాది పాడి పంటలు బాగా పండి అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని ఆ వేంకటేశ్వర స్వామిని కోరుకుంటున్నట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మాట్లాడుతూ పట్టణంలో శ్రీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. వినుకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు జీవీ ఆంజనేయులుకు శ్రీవారి దివ్యాశీస్సులు ఉండాలన్నారు. జీవీ నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పూర్తిగా లభించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కొణిజేటి నాగ శ్రీను రాయల్ పాల్గొన్నారు.

మేనేజ్‌మెంట్ వారీగా ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలి : ఎస్టీయూ

విశాలాంధ్ర-చిలకలూరిపేట: మున్సిపల్ మేనేజ్ మెంట్ వారీగా సర్దుబాటు చేయాలనీ ఎస్టీయూ డిమాండ్ చేస్తోందని ఎస్టీయూ రాష్ట్ర డైరీ కమిటీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం చిలకలూరిపేట మండల విద్యా శాఖాధికారి కే లక్ష్మి కు ఎస్టీయూ పట్టణ శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్, మండల పరిషత్, మున్సిపల్, మేనేజ్ మెంట్ వారిగానే ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలని 84లో కూడా సూచించారని తెలిపారు. మున్సిపల్ పాఠశాలలలో జీవో 117 ప్రకారం ఎలాంటి ప్రమోషన్లు గతంలో జరగలేదు. అదేవిధంగా మున్సిపల్ ఉపాధ్యాయులకు ఆ జీవో వర్తిస్తుందని చెప్పలేదు కావున మున్సిపల్ పాఠశాలలను సర్దుబాటు ప్రక్రియ నుంచి మినహాయించాలనీ డిమాండ్ చేశారు. ఒకవేళ మున్సిపల్ పాఠశాలలో కూడా 117 ప్రకారం సర్దుబాటు చేయాలనుకుంటే, వెంటనే ప్రమోషన్స్ కోసం షెడ్యూల్ ప్రకటించి ప్రమోషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత మాత్రమే సర్దుబాటు చేయాలన్నారు. జీవో 117 ప్రకారము మునిసిపాలిటీలలో కూడా సర్దుబాటు జరగాలంటే ప్రస్తుతం మునిసిపాలిటీలలో ఉన్న మెరిట్ సీనియారిటీ జాబితాల స్థానంలో, మెరిట్ కం రోస్టర్ సీనియారిటీ జాబితాలను సిద్ధం చేసి, ఆ తర్వాత మాత్రమే సర్దుబాటు జరగాలన్నారు. మండల ఉపాధ్యాయులను మున్సిపాలిటీలో మున్సిపల్ ఉపాధ్యాయులను మండలంలో సర్దుబాటు చేయడాన్ని ఎస్టీయూ వ్యతిరేకిస్తుందన్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న మున్సిపల్ ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వకుండా జిల్లా పరిషత్ ఉపాధ్యాయులతో నింపడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, మునిసిపల్, కార్పొరేషన్ ఉపాధ్యాయులను అదే మున్సిపాలిటీ, కార్పొరేషన్‌లో సర్దుబాటు చేయాలనీ మునిసిపల్ ఉపాధ్యాయులు కొరత ఉన్న చోట అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించాలనీ ప్రభుత్వం శ్వాశత ప్రాతిపదికన రేషన లైజేషన్ చేసి పోస్టులు మంజూరు చేసి సర్దుబాటు చేయాలనీ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా కార్యదర్శి విను కొండ అక్కయ్య, పట్టణ అధ్యక్షులు మేకల కోటేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి వడ్లాన జయప్రకాష్, షేక్ జమీర్ బాషా, షేక్ ఫరిశా, యన్ కాలేషా పాల్గొన్నారు.

ప్రజల హృదయాల్లో చిరంజీవిది చెరగని ముద్ర

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: సినీపరిశ్రమలో స్వయంకృషితో అత్యున్నత స్థాయి శిఖరాలకు చేరుకున్న పద్మభూషణ్, డాక్టర్ చిరంజీవి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యురాలు గళ్లా మాధవి అన్నారు. చిరంజీవి జన్మదినోత్సవాల్లో భాగంగా గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆధ్వర్యంలో మంగళవారం నాటకరంగ కళాకారులకు ఘనసన్మానం చేశారు. మాధవి మాట్లాడుతూ తెలుగువాడి సత్తా ఏమిటో ప్రపంచానికి చాటిచెప్పిన తెలుగుతల్లి కన్నబిడ్డ చిరంజీవన్నారు. ఆళ్ళ హరి మాట్లాడుతూ చిరంజీవి కళా రంగానికి, సమాజానికి చేసిన, చేస్తున్న సేవలు అజరామరమన్నారు. అనంతరం కళాకారులకు పది వేల రూపాయల చెక్‌ను అందించారు. ప్రముఖ నాటక రంగ కళాకారులైన పాగళ్ళ సురేష్, పట్నంశెట్టి చిట్టిబాబు, మన్యం వీరయ్య, పట్నంశెట్టి రాంబాబు, కుంచనపల్లి వీరరాఘవమ్మ, కుర్రా ఆంజనేయులు, యస్‌కే మీరావలి, గుంజి రమణలను దుస్సాలువాతో ఘనంగా సన్మానించారు. కళాభిమానులు పాములు, కూటమి నేతలు నంది సరస్వతి, కసుకుర్తి అరుణ, రాధా కృష్ణ మూర్తి, సయ్యద్ చాంద్, కోలా అంజి, కొలసాని బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చేయడమే లక్ష్యం: ఎమ్మెల్యే నసీర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే గుంటూరు తూర్పులో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ అన్నారు. స్థానిక ఐదో డివిజన్ రామిరెడ్డి తోట 3, 4 లైన్లలో రూ. 49.80 లక్షల నిధులతో నిర్మిస్తున్న నూతన మంచినీటి పైప్ లైన్ నిర్మాణ పనులకు మంగళవారం ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గ పరిధిలోని అన్ని వార్డుల్లో ప్రతి ఇంటికి వాటర్ పైప్ లైన్ ఉండాలని, మున్సిపల్ అధికారులు మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఏ ఒక్కరికి నీటి సమస్య లేకుండా చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. శివారుల్లో ఉండే వారికి కూడా మంచినీరు అందాలని, ఆ దిశగా తమ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో చిలక వెంకటేశ్వర్లు, కోట పిచ్చిరెడ్డి, ఉప్పలపాటి మునీ, జానీ, జాగర్లమూడి శ్రీనివాస్, సలాం, ఖుద్దున్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ అడిషనల్ ఎస్పీ శ్రీనివాస్‌కు డిస్క్ మెడల్ అభినందనీయం: ఎస్పీ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు జిల్లాలో విధులు నిర్వహిస్తున్న జిల్లా క్రైమ్ అడిషనల్ ఎస్పీ అరిటాకుల శ్రీనివాస్ రావు జిల్లాలో నేరాలు అరికట్టడంలో ప్రతిభ కనపరిచినందుకు గాను రాష్ట్ర డీజీపీ ద్వారకా తిరుమలరావుచే డీజీపీ కమండేషన్ డిస్క్ మెడల్, ప్రశంసా పత్రం అందించారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ చేతుల మీదుగా డీజీపీ కమండేషన్ డిస్క్ మెడల్, ప్రశంసా పత్రం‌ను క్రైమ్ అడిషనల్ ఎస్పీ అరిటాకుల శ్రీనివాసరావుకు మంగళవారం బహుకరించారు. ఎస్పీ మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో అనేక సంచలనం సృష్టించిన నేరాల్లో నిందితులను పట్టుకొని బాధితులకు సకాలంలో వారి సొమ్మును అందించటంలో విశేష కృషి కనబరిచిన క్రైమ్ అడిషనల్ ఎస్పీ అరిటాకుల శ్రీనివాసరావు ప్రతిభను గుర్తించి రాష్ట్ర పోలీస్ శాఖ డీజీపీ కమండేషన్ డిస్క్ మెడల్, ప్రశంసా పత్రం అందించటం ఎంతో అభినందనీయమని కొనియాడారు.

మెరుగైన పారిశుధ్యానికి ప్రజలతో పాటు

కార్మిక సంఘాలు సహకరించాలి: కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న వనరులతో మెరుగైన పారిశుధ్యాన్ని సాధించడానికి నగర ప్రజలతో పాటుగా కార్మిక సంఘాలు కూడా సహకరించి, పరిశుభ్రమైన నగరం కోసం చేసే కృషిలో భాగస్వాములు కావాలని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు కోరారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ప్రజారోగ్య విభాగంలో చేపట్టాల్సిన అంశాలపై వివిధ కార్మిక సంఘాల నాయకులు, అధికారులతో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ నగర ప్రజలకు మెరుగైన పారిశుధ్యం అందించేందుకు నగరపాలక సంస్థ నుంచి అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాల్సి ఉంటుందన్నారు. నగరంలో శానిటరీ డివిజన్ల వారీగా కార్మికులను రేషనలైజేషన్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్మిక సంఘాల నాయకులు కూడా క్లీన్ గుంటూరుగా మార్చుకోవడంలో అంకితభావంతో నగరపాలక సంస్థకు సహకరించాలని కోరారు. ఇందులో భాగంగా నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగంకు కేటాయించిన ఈ-ఆటోలు, పుష్ కాట్స్, ట్రాక్టర్లు వంటి వాటికి మరమత్తులు ఉంటే వెంటనే చేపడతామని తెలిపారు. కార్మికుల హాజరు వేసే మస్టర్ పాయింట్స్ కూడా కార్మికులకు అనుకూలంగా ఉండేలా మార్చడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎంహెచ్‌ఓని ఆదేశించారు. నగర ప్రజలు కూడా తమ ఇళ్లల్లో వచ్చే వ్యర్థాలను రోడ్ల మీద, కాల్వల్లో వేయకుండా తమ ఇళ్ళ వద్దకు వచ్చే పుష్ కాట్ లేదా ఆటోకే వ్యర్థాలను అందించాలన్నారు. సచివాలయం వారీగా ఏ ప్రాంతానికి ఏ సమయంలో ప్రజారోగ్య కార్మికులు చెత్త సేకరణకు వస్తారో ప్రజలకు ముందుగానే తెలియచేస్తామని తెలిపారు. అనంతరం కార్మిక సంఘాల నాయకుల అభిప్రాయాలను కూడా అడిగి తెలుసుకొని, మస్టర్ పాయింట్స్ వద్ద మౌలిక వసతుల కల్పన, ఇతర సూచనలను పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో అదనపు కమిషనర్ కె.రాజ్యలక్ష్మి, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్ శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, డి.వెంకట లక్ష్మి, ఎంహెచ్‌ఓ మధుసూదన్, ఎస్ఈ శ్యాం సుందర్, వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.